


2 లో...

ఎదురుచూపులు వీడి .. ఎగ్జాంకు ప్రిపేర్‌కండి


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ



suryaapragna71@gmail.com
బుధవారం 22 మే 2024
పేజీలు 12

























# కరెంట్ అఫైర్స్



General English 4లో...

ఎకానమి 11లో...



ఆర్థిక గణాంకశాస్త్రం 3లో...



తెలంగాణా జాగ్రఫీ 11లో...



విద్యా ఉద్యోగ సమాచారం 12లో...

APPSC
TSPSC
పరీక్షల ప్రత్యేకం

# ఎదురుచూపులు వీడి.. ఎగ్జాంకి ప్రిపేర్ కండి..!

**ఎర్రటి ఎండాకాలం. సూరీడు నడినెత్తికి రాకముందే నడివీధులు నిప్పులు చెరుగుతున్నాయి. మధ్యలో అప్పుడప్పుడూ పలకరించి వెళ్ళే వేసవి మామిడి చిరుజల్లులు (మాంగో షవర్స్) (మొన్న ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఈ ప్రశ్న వచ్చింది) సరే, లోకంలో పాపం పెరిగినప్పటికినీ సృష్టిధర్మం ప్రకారం వానలు కురవవలసిందే. కాకపోతే ఎల్‌నినో ప్రభావం వల్ల సమయానికి ఋతుపవనాలు రాక రైతన్నలు, చెట్టూ, చేమా, పిట్ట పిచ్చుక, పశువులు వాన కొరకు ఎదురు చూస్తున్నాయి.**

ఇప్పుడు మనం చెప్పుకున్నవారు ఒక్కరే వానలకు ఎదురు చూడడం లేదు. ఇంకా చాతపక్షులు అని ఉంటాయి. అవి ఎంత దప్పికగా ఉన్నా కరిమబ్బుని పొడిచి పొడిచి నీళ్ళు తాగుతాయే తప్ప మరే ఇతర నీళ్ళు ముట్టుకోవు. అందుకనే మనందరికన్నా ఎక్కువగా వాన నీళ్ళ కొరకు చాతపక్షులు ఎదురు చూస్తుంటాయి. అవి ఎంగిలి పడిన తరువాతే మనకు వర్షం కురుస్తుంది.

**నిరంతరం ఎదురుచూపులే....**

నిజానికి మనిషి బ్రతుకు కూడా నిరంతరం ఎదురుచూపులే. పోటీ పరీక్షలు రాసే విద్యార్థులు ఐదేళ్ళు నోటిఫికేషన్‌ల కొరకు ఎదురుచూడాల్సి వచ్చింది. కష్టపడి ప్రిలిమ్స్‌ని గట్టెక్కించారు. తెలంగాణా రాష్ట్రంలో అయితే గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షలు రాయడానికి ఉద్యోగార్థులు ఇంకా ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

**విలువైన కాలాన్ని హరిద్దామా...?**

ఇక, ఆంధ్రప్రదేశ్‌లో అయితే కొంతమంది ఉద్యోగార్థులు ప్రిపరేషన్ సరిగ్గా చేయడం లేదు. ఎన్నికల ఫలితాల కొరకు ఎదురుచూస్తున్నారు. ఆ ఆలోచనలతో చదువుని పక్కన పెట్టేశారు. ఎన్నికల ఫలితాలూ వస్తాయి, నాయకులూ వస్తారు, పాలకులూ అవుతారు. అది అలా జరిగిపోతుంది. కానీ మనం ఈ మధ్య ఎదురుచూపులలో పడి విలువైన కాలాన్ని హరిద్దామా?


ప్రజాస్వామ్యంలో అందం ఏంటంటే, ఓటు వేసిన వారందరికీ తెలుసును తాము ఎవరికి ఓటు వేశామో! కానీ మళ్ళీ అందరూ కలిసి ఎవరు గెలుస్తారా అని ఎదురు చూస్తుంటారు. జరగవలసింది జరగక మానదు, ఫలితాలు అనే సినిమా కోసం ఇప్పటినుండి ఉన్న పనులు మానేసి ప్రేక్షకులు వీక్షకులు అవుతామంటే కుదరదుగదండి. జనాలు ఎదురుచూస్తారులేండి... కానీ పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మనం ప్రిపేర్ కావాలిగదండి! ఒకసారి ఆలోచించండి.. ముందు మీరు చదవాలి.

**పరీక్ష వాయిదా పడుతుందా...?**

మళ్ళీ మనవాళ్ళు మరొకటి మొదలేశారు. ఎ.పి.పి. ఎస్.సి. గ్రూప్-2 మెయిన్స్ వాయిదా పడదా? అని. దీనికి ఎదురుచూపులే కావడం విశేషం. ఒకటి నిజం అవుతుందేమో? ప్రభుత్వం మారితే పరీక్ష కొద్దో గొప్పో వాయిదా పడవచ్చు. లేకపోతే జులై 28 ఖాయంగా జరగవచ్చు. కనుక ఎలక్షన్‌ల ఫలితాల కొరకు ఎదురు చూసి, పరీక్ష వాయిదా కొరకు ఎదురు చూస్తే జీవితం మొత్తం ఎదురు చూడవలసి వస్తుంది. అసలు పోటీ పరీక్షల్లో ఎదురుచూపులు వద్దు. ఏ రోజుకారోజు చదివి తీరవలసిందే.

జీవితంలో మనకు అత్యంత ముఖ్యమయిన వ్యక్తి కొరకు లేదా సంఘటన కొరకు ఎదురు చూస్తే తప్పు లేదు. ఆ వ్యక్తి వల్లనో లేదా ఆ సంఘటన వల్లనో మన మనసు సంతోషపడవచ్చు. అంతేకాదు ఇన్నాళ్ళు ఎదురు చూసాం, అమ్మయ్య ఇప్పటికి మనం అనుకున్నది జరిగింది అని ఆనందించవచ్చు. కానీ ఈ మొత్తం జర్నీలో మనం ఎంత ఆనందంగా ఉన్నామా లేదా అన్నది చాలా ముఖ్యం.

**సందేహాలు**



పోటీపరీక్షలకి ప్రిపేరయ్యే మీకు వందల సందేహాలు ఉంటాయి. ఈ సందేహాలతో జర్నీ చేస్తూనే, మరోపక్క ప్రిపేర్ అవుతుంటారు. ఆ సందేహాలలో అసలు జాబ్ వస్తుందా? అనేది మొదటి సందేహం. పేపర్ తేలికగా వస్తుందా? కఠినాతి కఠినంగా వస్తుందా? మరో సందేహం. పరీక్ష రద్దు అవుతుందా? ఇంకో సందేహం. పరీక్ష వాయిదానా? వేరొక సందేహం. ఈ సందేహాలను మూట కట్టి, అదిమిపట్టి, తొక్కినారతీసి, ఒకపక్కన పడేసి, సూటిగా సబ్జెక్టు ప్రిపరేషన్ చేయాలి. ఎవరయితే ఇలా చేయగలరో వారే విజేతలు అవుతారు.

**సందేహాలకి సమాధానం**

మీ సందేహాలకి నేను ఇపుడే సమాధానం చెపుతాను చూడండి.

**(1) అసలు జాబ్ వస్తుందా?**

- మీరు బాగా కష్టపడి లోతుగా చదివితే జాబ్ వచ్చి తీరుతుంది.

**2) పేపర్ కఠినంగా వస్తుందా? లేదా సులువుగానా**

- దానికి నా జవాబు మీరు, నేనూ దానికి జవాబు చెప్పలేం.కానీ విషయం (సబ్జెక్ట్)లోతుగా చదివినపుడు పేపర్ ఎలా ఉన్నా బాగా రాస్తారు.

**(3) పరీక్ష రద్దవుతుందా?**

- నా జవాబు - కాదు, రద్దు కాదు. రద్దు అనే సందేహం మీలో ప్రవేశిస్తే అసలు మీరు ప్రిపేరేషన్‌ని మానసికంగా సరిగ్గా చేయలేరు.

**(4) పరీక్ష వాయిదా పడుతుందా?**

- దీనికి ఇంతకుమునుపే జవాబు చెప్పుకున్నాం. కనుక సందేహాలు వీడి గట్టిగా మోత మోగిపోయే టట్లు చదవండి.

**అసలు పోటీ తక్కువే...**

సార్! ఉద్యోగాలు ఉన్నవే వేయి కదా! రాస్తుంది 90 వేల మందికి పైబడి కదా! మరెలాగ సారూ? అని మీరు అనవచ్చు. 90వేలమంది అనే అంకె మీకు పెద్దగా అనిపించవచ్చు. కానీ, ఇందులో గట్టిగా పోటీ ఇచ్చేవారు తొమ్మిది వేలమంది కూడా ఉండట్లేదు. అదీ కూడా ఒక్కో మార్కు తేడాతోనే జాబ్ కోల్పోతాం కనుక మీరు ఎంతగానో ఎదురుచూసిన గ్రూప్-2 మెయిన్స్ అయితే జరగబోతోంది. అలానే తెలంగాణలో గ్రూప్-2, గ్రూప్-1లు జరగబోతున్నాయి. సిద్ధంగా ఉండండి. ఎదురు చూడకండి. చదవండి.

బుద్ధుడన్నట్లు 'ఈ లోకంలో మనుషులు ఎల్లపుడూ ఏదోఒక దానికోసం ఎదురుచూస్తూనే ఉంటారు. అంటే కోరికలతో సతమత మవుతుంటారు' 'ఒకవేళ ఏవైనా ఎదురుచూపులు నెరవేరకపోతే ఆశ్చర్యపోవద్దు. దానినే మనం జీవితం అంటాం'. కానీ మనకు బతకడానికి వంద ఆప్షన్స్ ఉంటాయి. లోకంలో అందరూ ఏదో ఒక ఆప్షన్‌ని ఎంచుకొని బ్రతికేస్తున్నారు. కానీ అవకాశం ఉన్నపుడు మాత్రం అనుకున్న ఆప్షన్ కొరకు, సాధించే వరకు నిద్రపోవద్దు. ఇదెలాంటిదంటే 'ఈ ప్రపంచంలో నూటికి నూరుపాళ్ళు ఎవరినీ ఇష్టపడ లేము. కానీ నచ్చిన విషయాన్ని పంచుకొని, నచ్చని విషయాన్ని తెంచుకొని ముందు కు పోవల సిందే! మనుషులుగా జన్మిం చాము కదా!'



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ఇక్ష్వాకుల కాలంలో 'శ్రీ'లు ఎవరు? ఏమి చేసారు?**

**1.శాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి మేనత్త. శ్రీశాంతమాలుడి సోదరి. ఈవిడ కుమార్తె శాంతిశ్రీని వీరపురుషదత్త వివాహం చేసుకున్నాడు. మేనత్తల కుమార్తెలను వివాహం చేసుకొనే ఆచారం ఈ వివాహంతోనే తెలుగునాట ప్రారంభమైంది.

**2.హార్మ్యశ్రీ:** వీరపురుషదత్తుడి మరో మేనత్త. ఈమె కుమార్తెలను కూడా వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు.

**3.చటిశ్రీ-బాపిశ్రీ:** వీరిరువురిని వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు. వీరిరువురు హార్మ్యశ్రీ కుమార్తెలు.

**4.అటవిశాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి సోదరి. ఈమె నాగార్జునకొండ వద్ద పారావతా విహారాన్ని పునరుద్ధరించింది.

**5.కొండబలిశ్రీ:** వీరపురుషదత్తుడి కుమార్తె. ఈమె మహిషాశకులు అనే బౌద్ధశాఖ బిక్షువులకి నాగార్జున కొండవద్ద బౌద్ధ విహారం నిర్మించింది.

**6.బోధిశ్రీ:** ప్రాచీన తెలుగునాట మొట్టమొదటి బౌద్ధ బిక్షుణి. ఇక్ష్వాకుల భాండాగారికుడు బోధిశర్మకి మేనకోడలు. రేవంతుడనే అమరావతి వ్యాపారవేత్త బిడ్డ. ఈమె యవ్వన ప్రాయంలోనే బౌద్ధాన్ని పుచ్చుకొని బౌద్ధమతాభివృద్ధికి నాగార్జునకొండ వద్ద సింహళి బౌద్ధ విహారం నిర్మించారు. అనేక దానధర్మాలు చేసారు.

**7.ఎలిశ్రీ:** ఎహుబల శాంతమాలుడి మనవడు మరియు సేనాని ఎలిశ్రీ. ఇతను ఎహుబల శాంతమా లుడి 11వ రాజ్యపాలనాకాలంలో విజయపురి వద్ద సర్వదేవాధి దేవాలయం నిర్మించాడు. అంతేకాదు, ఏలేశ్వరం గట్టు అనే పట్టణాన్ని నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని కృష్ణానది దీవిలో ఈపట్టణం నిర్మించాడు. కానీ నాగార్జున సాగర్ నీళ్ళల్లో ఈ పట్టణం కలిసిపోయింది. అయితే ప్రస్తుతం ఎలిశ్రీ కట్టిన ఏలేశ్వరంలో కాత్యాయనీ సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయం పూజలందుకుంటున్నది.

**8. నొదుకశ్రీ:** ఇక్ష్వాకులలో చివరిరాజు రుద్రపురుషదత్తుడు. (2018 గ్రూప్-2లో ఇది అడిగారు) ఇతని కాలంలోని సేనాని పేరు నొదుక శ్రీ. ఇతను గుంటూరు జిల్లాలోని నాగులాపురంలో ఉన్న హలంపురస్వామికి భూదానం చేసాడు. ఈ పరంగా నొదుకశ్రీ పేరు గాంచెను. ఈ భూ దానాన్ని ఇతను తనరాజు రుద్రపురుషదత్తుడి నాలుగవ పాలనా సంవత్సరాన చేయడం జరిగింది.

## సదస్సులు-సమావేశాలు

- కామన్‌వెల్త్ న్యాయవిద్యాసంస్థ కామన్వెల్త్ అటార్నీలు సొలిసిటర్ జనరల్స్ సదస్సు 2024 జనవరి 3న న్యూఢిల్లీలో జరిగింది.
- 2024 జనవరి 26న జైపూర్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోడీ చర్చలు జరిపారు. అంతరిక్ష, రక్షణ రంగాలలో పరస్పర సహకారంపై ఒప్పందాలు చేసుకున్నారు. 2026ను భారత్-ఫ్రాన్స్ సంయుక్తంగా ఆవిష్కరణల సంవత్సరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- ఉగాండా రాజధాని కంపాలాలో అలీనోద్యమ సదస్సు జరిగింది. కంపాలా సదస్సులో భారత-మాల్దీవుల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాల్దీవుల మంత్రి మూసా జమీర్ పాల్గొన్నారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 54వ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు జరిగింది. ఈ వేదిక ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఏషియన్ మెడిటెక్ ఇన్నోవేషన్ సదస్సును 2024లో హైదరాబాద్‌లో నిర్వహించారు.
- పదవ వైబ్రెంట్ సదస్సు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2024 జనవరి 10న నిర్వహించారు. దీనిలో ప్రధాని మోడీతో పాటు యూఏఈ అధ్యక్షుడు షేక్. మహ్మద్ బీన్ జయిద్ అల్ సహ్యాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
- చిత్తడినేలలు- జీవవైవిద్యం పై అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగింది.
- రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు రాజమహేంద్రవరంలో జరిగాయి.
- జనవరి 5-7వరకు అంతర్జాతీయ న్యూరోసైన్స్ సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు.
- 21వ బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు.నోబెల్ బహుమతి గ్రహీత గ్రెగ్ సెమెంజాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.
- కాన్‌స్టిట్యూషన్ & నేషనల్ యూనిట్ 2024 సదస్సును బెంగుళూరులో నిర్వహించారు.
- జి-20 శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జెనిరోలో జరిగింది.
- నదుల అనుసంధానంపై టాస్క్ ఫోర్స్ కమిటీ ఏప్రిల్ 19న న్యూఢిల్లీలో జరిగింది.
- ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశం న్యూయార్క్‌లో మార్చి 10న జరిగింది.
- నాలుగవ షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు మార్చ్ 19న న్యూఢిల్లీలో నిర్వహించారు.
- సూడాన్ కోసం అంతర్జాతీయ మానవత్వ సదస్సు ఏప్రిల్ 15న పారిస్‌లో నిర్వహించారు.
- వాతావరణ మార్పులపై నిర్వహించిన మేఘయాన్-24 సదస్సు మార్చి 28న కొచ్చిలోని సదరన్ నావెల్ కమాండ్‌లో జరిగింది.
- మొదటి భారత స్టీమ్ బాయిలర్ ఎక్స్‌పో 2024 గౌహతిలో మార్చి 7న జరిగింది.
- జియో పాలిటిక్స్, జియో ఎకనామిక్స్‌కు సంబంధించిన 9వ రైసినా డైలాగ్ న్యూఢిల్లీలో నిర్వహించారు. దీని ఇతివృత్తం చతురంగః కానిఫ్లిక్ట్, కాంటెస్ట్, కో-ఆపరేట్, క్రియేట్
- ఏడవ హిందూ మహాసముద్రాల సదస్సు ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో నిర్వహించారు.
- కామన్‌వెల్త్ లీగల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ (సిఎల్ఇఏ) - కామన్‌వెల్త్ అటార్నీస్ & సొలిసిటర్ జనరల్స్ కాన్ఫరెన్స్-న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్
- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) 54వ సదస్సు జనవరి 05-19 దావోస్‌లో నిర్వహించారు.
- యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ వార్షిక సమావేశం 2024 జులై 21-31 వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తారు.
- 2024 ప్రపంచ ప్రభుత్వాల సమావేశం- దుబాయ్ దీని ఇతివృత్తం భవిష్యత్ ప్రభుత్వాల నిర్మితి.
- 67వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ -లక్నో
- ఇండస్‌ఫుడ్ 2024 సమావేశం -గ్రేటర్ నోయిడా
- ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ జనవరి 8-10 -గోవా.
- 58వ అఖిల భారత డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సదస్సు జనవరి 5-7వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగింది.
- యూత్ ఫర్ ఉన్నతి & వికాస్ విత్ ఏఐ సదస్సు న్యూఢిల్లీలో భారత్ మండపంలో నిర్వహించారు.

ఏపీఎస్‌సీ, బ్యాంక్ ఎగ్జామ్ స్పెషల్

# ఆర్థిక గణాంకశాస్త్రము

## ప్రాథమిక అంశాలు

(గత వారం తరువాయి...)

**సూచీ సంఖ్యలు :**

- రెండు కాలవ్యవధుల మధ్య పరస్పర సంబంధం గల చలరాశుల సముదాయాల సాపేక్షిక మార్పులను విశదీకరించి కొలిచే సంఖ్యల శ్రేణులను సూచీ సంఖ్యలు అంటారు.

**జీవన వ్యయ సూచీ సంఖ్య :**

- ఏ సమయంలో అయినా ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఒక సమాజంలోని ఒక నిర్ణీత తరగతి ప్రజలు యొక్క కొనుగోలు శక్తిపై కొన్ని వస్తువుల లేక సేవల ధరలలో వచ్చిన మార్పుల ప్రభావాన్ని సూచించునదే జీవన వ్యయం సూచీ సంఖ్య.

**ప్రవృత్తి :**

- కాలశ్రేణుల యొక్క సాధారణ రూపము మరియు మార్పుదశను ప్రవృత్తి అంటారు.

**చలిత మాధ్యమము :**

- నిర్ణీత కాలవ్యవధులలోని విలువల సగటును చలిత మాధ్యమము అంటారు.

**కనిష్ట వర్గాల పద్ధతి :**

- దీనిని కాలశ్రేణుల యందు ఒక సరళరేఖ పద్ధతిని సంధానం చేయుటకు ఉపయోగిస్తారు.

**కుకుత్వము :**

- ఇది విభాజనము యొక్క ఒక ధర్మం. ఇది దానియొక్క ఉచ్ఛ్రుతత్వాన్ని తెలుపుతుంది.

**అపరిష్కృత జనన రేటు :**

- శిశుజననాల ద్వారా జనాభాయందు సాపేక్ష పెరుగుదలను అపరిష్కృత జనన రేటు అంటారు.

**నిర్ణీత ఫలదీకరణ రేటు :**

- వయస్సు విభజన ఆధారంగా ఫలదీకరణ రేటును గణన చేసినట్లు అయితే దానిని నిర్ణీత ఫలదీకరణ రేటు అంటారు

**మొత్తం ఫలదీకరణ రేటు :**

- 15 సంవత్సరాల వయస్సు గల 50 సంవత్సరాల వయస్సు వచ్చువరకు ఇవ్వదగిన మొత్తం జననాల సంఖ్యను మొత్తం ఫలదీకరణ రేటు అంటారు.

**సాధారణ ఫలదీకరణ రేటు :**

- 1000మంది పునరుత్పత్తి శక్తి ఉన్న స్త్రీలకు పుట్టిన జననాల రేటును సాధారణ ఫలదీకరణ రేటు అంటారు.

**మొత్తం ఫలదీకరణ రేటు :**

- 15 సంవత్సరాల వయస్సున్న స్త్రీ 50 సంవత్సరాల వయస్సు వచ్చువరకు ఇవ్వదగిన మొత్తం జననాల సంఖ్యను మొత్తం ఫలదీకరణ రేటు అంటారు.

**స్థూల పునరుత్పత్తి రేటు :**

- ప్రతి సంవత్సరము ఒక స్త్రీకి జన్మించే ఆడశిశువుల సంఖ్యను స్థూల పునరుత్పత్తి రేటు అంటారు.

**నికర పునరుత్పత్తి రేటు :**

- ఒక స్త్రీకి జన్మించిన ఆడశిశువులలో పెరిగి పెద్దవారైన తరువాత పునరుత్పత్తి శక్తిని పొందిన వారి సంఖ్యను నికర పునరుత్పత్తి రేటు అంటారు.

**అపరిష్కృత మృతిరేటు :**

- ఒక నిర్ణీత కాలంలో మొత్తం మరణాలకు, మొత్తం జన సంఖ్యకు గల నిష్పత్తిని 1000చే గుణించగా లభించినదే అపరిష్కృత మృతిరేటు అంటారు.

**నిర్ణీత మృతిరేటు :**

- ఒక నిర్ణీత వయస్సు వర్గము యొక్క మృతిరేటును గణన చేసినట్లు అయితే దానిని నిర్ణీత మృతిరేటు అంటారు.

**గణాంక శోధన :**

- ఒక చలరాశి లేదా లక్షణమునకు సంబంధించిన దత్తాంశాన్ని ఒక శాస్త్రీయ పద్ధతి ప్రకారం సేకరించే విధానాన్ని గణాంక శోధన అంటాము.

**దత్తాంశ శ్రేణీకరణ :**

- గణాంక దత్తాంశాన్ని మరింత అర్థవంతంగానూ, ఉపయోగవంతంగానూ చేయుటకు వర్గీకృత దత్తాంశాన్ని ఒక పద్ధతి ప్రకారం అమర్చాలి. సాధారణ లక్షణాల ఆధారంగా గానీ, శ్రేణుల నిర్మాణ పద్ధతుల ఆధారంగా గానీ దత్తాంశాన్ని వరుసక్రమంలో అమర్చే విధానాన్ని శ్రేణీకరణ అంటారు.

**బాహుళకము :**

- అంశాల శ్రేణులలో గాని, సమూహాలలో గాని తరచుగా వచ్చు విలువ దానిచుట్టూ మిగతా అంశాలు ఎక్కువ సాంద్రత ఉన్నట్లు విభాజనము జరిగినచో ఆ విలువను బాహుళకము అంటారు.

**హరమధ్యమము :**

- దత్తాంశములో ఇవ్వబడిన విలువల వ్యుత్క్రమాల యొక్క అంకమధ్యమానికి వ్యుత్క్రమాన్ని హర మధ్యమము అంటారు.

**వైషమ్యము :**

- కేంద్ర విలువకు ఇరుప్రక్కల ఉన్న విభాజనపు విలువల యొక్క సౌష్టవ మానమును వైషమ్యము అంటారు.

**జనాభా లెక్కల సేకరణ :**

- ఒక నిర్ణీత సమయమున ఒక దేశమునకు లేక ఒక నిర్ణీత ప్రాంతమునకు సంబంధించిన ఆర్థిక, సాంఘిక జనాభా పరమైన విషయములను సేకరించి, క్లుప్తీకరించి, ముద్రించుట వరకు జరుగు అన్ని దశలను కలిపి జనాభా లెక్కల సేకరణ అంటారు.

**సాపేక్ష ధర :**

- ఒక వస్తువు ఒక నిర్ణీతకాలంలో ఉన్న ధరలకు, అదే వస్తువుకు ఆధార సంవత్సరంలోని ధరకు ఉన్న నిష్పత్తిని సాపేక్ష ధర అంటారు.
- ఒక ప్రాంతములోని ఒక తరగతికి చెందిన ప్రజల జీవన వ్యయంలోని మార్పులను గురించి తెలియజేయు సూచీ సంఖ్యను జీవన వ్యయ సూచీ సంఖ్య అంటారు.

**కుటుంబ బడ్జెట్ విచారణ :**

- కుటుంబ బడ్జెట్ పరిశీలన తరువాత ఒక కుటుంబపు వ్యయాన్ని గురించిన విచారణ జరపాలి. ఆ విధంగా జరిపిన దానిని కుటుంబ బడ్జెట్ విచారణ అంటారు.

**గణాంక శాస్త్ర నిర్వచనాలు :**

- బౌలీ అనే గణాంక శాస్త్రవేత్త ప్రకారం గణాంక శాస్త్రము అంకెలను సేకరించి లెక్కలు వ్రాసే శాస్త్రము.
- గణాంక శాస్త్రము దత్తాంశ సేకరణలోని గణాంకాలకు సగటును కట్టి ఒక విషయాన్ని వర్ణించి విశదీకరిస్తుంది.
- మానవుడు సంఘజీవి అని సాంఘిక వ్యవస్థలోని సర్వాంగ నిర్మాణాన్ని స్పష్టీకరించి పరిశీలించేది గణాంక శాస్త్రము.

**బోడింగ్‌టన్ ప్రకారం :**

- అంచనాలు కట్టి సంభావ్యతలను చదివే శాస్త్రమే గణాంక శాస్త్రము.

**బ్లయర్ ప్రకారం :**

- గణాంక శాస్త్రము ఒక శాస్త్రీయ పద్ధతి. ఈ పద్ధతి ద్వారా సంబంధము ఉన్న గణాంకాల బాంధవ్య అర్థము తెలుస్తుంది.

**డబ్ల్యు.ఐ.కింగ్ ప్రకారం :**

- సహజ విషయాలు, సాంఘిక విషయాలపై సేకరించిన అంకెల ఫలితాల ఆధారంగా సరైన నిర్ణయాలు చేసే పద్ధతి.

**సెలిగ్మన్ ప్రకారం :**

- ఒక విచారణకు సంబంధించిన దత్తాంశాన్ని శాస్త్రీయ పద్ధతులలో సేకరించి విశ్లేషించి, సమర్పించి, తారతమ్యమును పోల్చి, గణాంక విచారణ చేసే గణాంక దత్తాంశమే గణాంక శాస్త్రము.

**గణాంకాల లక్షణాలు :**


- గణాంకాలు సగటు వివరాల ఫలితాలను తెలియజేస్తాయి.
- గణాంకాలు సంఖ్యాత్మకంగానే ప్రస్ఫుటం చేయబడతాయి.
- విషయ వివరణలో వీలు అయినంత ఖచ్చితత్వం ఉంటుంది.

**గణాంక శాస్త్రం విధులు :**

- గణాంకశాస్త్రం మానవుని వ్యక్తిగత అనుభవాన్ని పెంచుతుంది.
- స్థూల దత్తాంశాన్ని విశ్లేషిస్తుంది.
- తారతమ్యము అధ్యయనం చేయుటకు వీలు కల్పించును.
- ప్రభుత్వ విధానాలను, చర్యల ఫలితాలను పరిశీలిస్తుంది.
- అంచనాలు వేయుటకు బాగా సహాయపడును.
- వివిధ గ్రూపుల మధ్య సంబంధమును అధ్యయనం చేయును.
- అన్ని సాధారణ అంశాలను వివరించును.

**గణాంకశాస్త్ర ప్రాముఖ్యం :**

- కొత్తగా పరిశ్రమ మరియు వ్యాపారాన్ని ప్రారంభించేవారికి మార్కెట్టు యొక్క పరిస్థితులను తెలుసుకొనుటకు గణాంక శాస్త్రము యొక్క ప్రాముఖ్యం చాలా ఉంది.
- వ్యాపార స్థానాన్ని నిర్ణయించును.
- గణాంకాల పరిమాణమును తెలుపును.
- వివిధరకాల మార్కెటింగ్ నిర్ణయాలను అమలు చేయును.
- ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళికలను తయారు చేయును.
- గణాంక పద్ధతులు నాణ్యత నియంత్రణకు సహాయపడును.
- గణాంక పద్ధతుల సహాయంతో ఉద్యోగుల పని సామర్థ్యాన్ని పెంచవచ్చును.
- ఖాతాలు మరియు ఆడిటింగ్ గురించి అవగాహన వస్తుంది.
- లాభాలను పెంచుటకు క్రియాత్మక పరిశోధనలు చాలా ఉపయోగపడును.
- ప్రభుత్వ యాజమాన్యమునకు తోడ్పడుట.
- ఆర్థిక ప్రణాళికలను విజయవంతంగా అమలుచేయుట.
- వ్యాపారస్తులకు, ఉత్పత్తిదారులకు గణాంకశాస్త్రము బాగా ఉపయోగపడును.
- ఆర్థికశాస్త్రవేత్తలకు పేదరికము, నిరుద్యోగము, ధరల పెరుగుదల మొదలైన సమస్యలను అధ్యయనం చేయుటకు ఉపయోగపడును.




## గణాంకశోధన రకాలు...

**గణాంక శోధన రకాలు :**

- జనాభా విచారణ (Census Enquiry)
- ప్రతిచయన విచారణ (Sample Enquiry)
- ప్రారంభిక విచారణ (Initial Enquiry)
- పునర్విచారణ (Repetitive Enquiry)
- ప్రత్యక్ష విచారణ (Direct Enquiry)
- పరోక్ష విచారణ (Indirect Enquiry)
- బహిరంగ విచారణ (Open Enquiry)
- రహస్య విచారణ (Confidential Enquiry)
- విస్తృత విచారణ (Extensive Enquiry)
- పరిమిత విచారణ (Limited Enquiry)
- క్రమ విచారణ (Regular Enquiry)
- తాత్కాలిక విచారణ (Adhoc Enquiry)

**గణాంక శోదన దశలు :**


- విచారణ ఉద్దేశ్యము
- విచారణ పరిధి
- దత్తాంశ సేకరణ మూలాలు
- విచారణ పద్ధతి
- గణాంక ప్రమాణం
- ఖచ్చితమైన పరిమితి

**గణాంక ప్లాను అమలు చేయు దశలు :**

- గణాంక ప్లానును చాలా జాగ్రత్త విపులంగా అమలు చేయాలి.
- వ్యవస్థాపూర్వక ఏర్పాట్లు
- వివిధ నమూనాలను ఏర్పాటు చేయుట.
- అవసరమైన సిబ్బంధిని క్షేత్రస్థాయిలో నియమించుట.
- దత్తాంశమును విశ్లేషించుట
- అంతిమ నివేదికను తయారుచేయుట.

**గణాంక నివేదిక అంశాలు :**

- సర్వే ఉద్దేశమును తెలియజేయుట
- పరిధిని వర్ణించుట
- సమాచార సేకరణ వివరణ
- సమాచార స్వభావ పద్ధతుల వివరణ
- ఫలితాల ఘనన
- ముఖ్యమైన అంశాల వివరణ
- గణాంక శోధన నిర్ధారణ అంశాలు
- సిబ్బంధి మరియు యంత్రాల వివరాలు
- గణాంక విశ్లేషణలో విధానాలు వివరాలు
- గణాంకాల తారతమ్యాల వివరాలు
- పాదసూచికలు, సూచీసంఖ్యా వివరాలు



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week..)

## TENSES

### 3. PRESENT PERFECT TENSE

* ఒక పని జరిగి చాలా తక్కువ సమయం అయినట్లయితే ఆ పనిని తెలియపరుచుటకు ఈ tense ని ఉపయోగిస్తాం.

Ex: నేను ఇప్పుడే కాఫీ త్రాగాను.
I have drunk coffee just now.

**structure :** S + have/has + $V_3$ + O

* **Agreement :** subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I, we, you, they → | | have + $V_3$ |
| he, she, it | → | has + $V_3$ |
| 3rd person (singular) | → | has + $V_3$ |
| 3rd person (plural) | → | have + $V_3$ |

* Nagative structure : S + have/has + not + $v_3$ + O
* Interrogative structure : Have/has + S + $v_3$ + O?

**Indications (గుర్తులు)**
just now (ఇప్పుడే), just before (ఇంతకు ముందు), already (ముందుగానే), recently (ఇటీవల), sofar (ఇటీవల), yet (ఇంకను), ever (ఇటీవల), a faw minutes ago (కొన్ని నిమిషాల క్రితం) a few minutes back (కొన్ని నిమిషాల ముందు), today (ఈ రోజు), this week (ఈ వారం), this month (ఈ నెల) by now (ఇంత వరకు), still now (ఇప్పటి వరకు), up to now (ఇంత వరకు)

**Examples**

1) I.............(buy) a pen just now. Ans: **have bought**
2) I............(see) the Taj Mahal recently. Ans: **have seen**
3) I...........(cut) my finger just now. Ans: **have cut**
4) I............(see) Raju this week. Ans: **have seen**
5) They.............. just............. (go) Ans: **have, gone**
6) I.............(see) it on the table this morning. Ans: **have seen**
7) Recently we .......... (meet) at the wedding of mutual friend of us. Ans: **have met**
8) look ! The ground is wet. It .............(rain) Ans: **has rained**
9) she................ (paint) a picture just now. Ans: **has painted**
10) He............... (go) out just. Ans: **has gone**
11) I................already................(see) the film. Ans: **have, seen**
12) she............... (visit) Delhi five times sofar. Ans: **has visited**
13) His leg is bleedeng. The dog..........(bite) him. Ans: **has bitten**
14) The wall is wet, he...........(paint) it. Ans: **has painted**
15) My finger is bleeding. I..................(cut) my finger. Ans: **have cut**

* **Negative:** S + have/has + not + $V_3$ + O

**Note:** "Yet" ను nagative sentence లో ఉపయోగిస్తాం.

1) He ............. the current bill yet. Ans: (2)
   1) has paid 2) has n't paid 3) pays 4) does n't pay
   yet ఉంది కావున negative structure ని ఎన్నుకోవాలి.
2) Madhu ................ (not arrive) yet. Ans: **has n't arrived**
3) I................ (not finish) the work ye.t Ans: **have n't finished**
4) She ................. (not paint) the door yet. Ans: **has not painted**

* **Interrogative:** Have/Has + S + $V_3$ + O?

**Note:** "Ever" ను Interrogative sentence లో ఉపయోగిస్తాం.

1) Have you every seen an elephant?
2) Have you ever tasted this item?
3) Has she ever cooked food?

### 4. PRESENT PERFECT CONTINUOUS TENSE

* గతంలో ఒక పని ప్రారంభమై ఆగిపోకుండా వర్తమానంలో కూడా కొనసాగుతున్నట్లయితే ఆ పనిని తెలియపరుచుటకు ఈ tense ని ఉపయోగిస్తాం.

[The work started in the past and it is still continuing]

Ex. : అతడు ఈ ఉదయం నుండి T.V. చూస్తున్నాడు.
He has been watching T.V. since morning.

**Structure:** S + have been/has been + $V_1$ + ing + O

* **Agreement:** Subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I, we, you, they → | | have been + $V_1$ + ing |
| he, she, it | → | has been + $V_1$ + ing |
| 3rd person (singular) | → | has been + $V_1$ + ing |
| 3rd person (plural) | → | have been + $V_1$ + ing |

**Indications (గుర్తులు)**
since + time, for + time, how long (ఎంతకాలం)

**Examples**

1) I ................... (teach) English since 1990. Ans: **have been teaching**
2) It ...................... (rain) since morning. Ans: **has been raining.**
3) Madhavi ........... (paint) the picture since 9 O' clock. Ans: **has been painting.**
4) They ................ (repair) the road for 4 years. Ans: **have been repairing**
5) Latha ................. (sing) since 8 O' clock. Ans: **has been singing.**
6) The child ................ (cry) since morning. Ans: **has been crying.**
7) They .............. (go) there for 6 years. Ans: **have been going.**
8) I ................ (work) here for a long time. Ans: **have been working.**
9) We ................. (live) here for five years. Ans: **have been living.**
10) He ................ (teach) English for 20 years. Ans: **has been teaching.**

**Note:** Since/for time లు గుర్తులుగా ఉండి main verb లేనపుడు దానిని position గా భావించి have been / has been వ్రాస్తాము.

1) She .............. (be) ill for five days. Ans: **has been**
2) It ................ (be) under repair for two weeks. Ans: **has been**
3) They ................. (be) in Hyderabad since 2000. Ans: **have been**
4) Srilekha .................. (be) in a comma for 5 years. Ans: **has been**

**Note:** "How long" ని interrogative sentence లో ఉపయోగిస్తాం.

1) How long ........... it .............. (rain) here? Ans: **has, been raining**
2) How long ............. they ............. (work) here? Ans: **have, been working**
3) How long ............ Krishna ......... (teach) in this school? Ans: **has, been teaching**

**Note:** Continuous tense లో ఉపయోగించరాని ($V_1$ + ing రూపంలేని) verbs ను ఇచ్చి since / for లు గుర్తులుగా ఇస్తే ఆ verbs ను present perfect tense లో వ్రాయాలి.

1) I have been Knowing him for a long time. (×)
   I have Known him for a long time (✓)
2) It has been belonging to our villge for a long time (×)
   It has belonged to our villge for a long time. (✓)
3) I have been liking since her childhood. (×)
   I have liked her since her childhood. (✓)
4) she has been having a computer for 10 years. (×)
   she has had a computer for 10 years. (✓)

KVR Sir, Director, KVR English Academy
Dilsukh Nagar, Hyderabad, Cell 9391057113




పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ పరీక్షలలో కరెంట్ అఫైర్స్ ఓ ముఖ్య విభాగం. 2023 జనవరి నుంచీ డిసెంబరు వరకు గల కరెంట్ అఫైర్స్‌కు ప్రజ్ఞ 27 డిసెంబరు 2023 సంచిక చూడండి. దీనిని సూర్య పేపర్ ఆన్‌లైన్ వెబ్ సైట్ www.suryaa.com లో చూడవచ్చు. 4 జనవరి నుంచీ ఏప్రిల్ వరకు గల కరెంట్ అఫైర్స్ ఈ సంచికలో అందిస్తున్నాం...**

- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ డాంగ్ జున్‌ను కొత్త రక్షణ మంత్రిగా నియమించారు.
- దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు.
- నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే రేప్ కేసులో దోషిగా తేలాడు.
- ఈ ఏడాది ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరిగిందని, జనవరి 1 నాటికి అది 800 కోట్లకు చేరుకుం టుందని యూఎస్ సెన్సస్ బ్యూరో వెల్లడించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధి రేటు 1 శాతం లోపేనని, అదే అమెరికాలో 0.53 శాతమని తెలిపింది.
- పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ బరిలోకి దిగుతున్నది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ బునేర్ జిల్లాలోని జనరల్ స్థానమైన పీకే-25 నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ పోటీ చేస్తున్నారు. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు.
- క్రిమికీటకాలు, పక్షులు, జంతువుల నుంచి మనుష లకు వ్యాపించే వ్యాధుల్లో నూతనంగా 'జోంబీ డీర్' వ్యాధి చేరింది.
- భారత్‌పైనా, ప్రధానమంత్రి నరేంద్రమోదీపైనా మాల్దీవుల మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు రాజేశాయి. ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనను ఉద్దే శిస్తూ మాల్దీవుల మంత్రులు సామాజిక మాధ్యమాల్లో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై భారత్ తీవ్రంగా మండిపడింది. బాలీవుడ్ నటులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు, నెటిజనులు సోషల్‌మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల్దీవులను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. మాల్దీవుల ప్రతిపక్షాలు కూడా ఆ దేశ ప్రభు త్వంపై విమర్శలు గుప్పించాయి. దీంతో మాల్దీవుల ప్రభుత్వం వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ముగ్గురు డిప్యూటీ మంత్రులపై సస్పెన్షన్ వేటు వేసింది.
- అయిదు దేశాలను పూర్తికాల సభ్యులుగా చేర్చు కొన్నామని బ్రిక్స్ ప్రకటించింది. బ్రిక్స్‌కు నాయకత్వం వహిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలను కొత్త సభ్యులుగా చేర్చుకొన్నారు.
- కెనడాలో ఆశ్రయం పొందుతున్న గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్‌ను భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రక టించింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల ఫోర్ట్ లాడర్‌డేల్‌లో టోర్నడో బీభత్సం సృష్టించింది.
- ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ , అతని ఇద్దరు కూతుళ్లు విమాన ప్రమాదంలో మరణించారు.
- ఇజ్రాయెల్ తన లక్ష్యాలను సాధించే వరకూ పాలస్తీనా యుద్ధం ఆగదని, ముఖ్యంగా హమాస్‌ని పూర్తిగా సర్వనాశనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు స్పష్టం చేశారు.
- అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని ఐక్యరాజ్యసమితి తన ఆర్థిక రిపోర్టులో పేర్కొన్నది. భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతంగా ఉంటుందని యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ తన రిపోర్టులో తెలిపింది.
- థాయిలాండ్‌లో గబ్బిలం జాతికి చెందిన కొత్త వైరస్‌ను గుర్తించారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సదస్సులో ప్రపంచ పర్యావరణం, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక మాంద్యం తదితర అంశాలపై ప్రభుత్వ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు చర్చలు జరపనున్నారు.
- మాల్దీవ్స్ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ మార్చి 15 లోగా తమ దేశం నుంచిసైనికులను ఉపసంహరించుకోవాలని అన్నారు
- 2023-24 ఏడాదికి ప్రపంచంలోని ఉత్తమ బియ్యం గా బాస్మతి నిలిచిందని దని ప్రముఖ ఫుడ్, ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రకటించింది. బాస్మతి తర్వాత రెండో స్థానంలో ఇటలీకి చెందిన అర్బోరియా, మూడో స్థానంలో పోర్చుగల్‌కు చెందిన కరోలినా బియ్యం నిలిచాయి. నాలుగైదు, స్థానాలను స్పెయిన్, జపాన్ బియ్యం దక్కించుకున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తివంతమైనవి గా హెన్లే పాస్‌పోర్ట్ ఇండెక్స్




పేర్కొన్నది. టాప్ ర్యాంకులో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ దేశాలు ఉన్నాయి. ఈ పాస్‌పోర్టులు ఉన్నవాళ్లు 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. తాజా ర్యాంకుల్లో ఇండియా పాస్‌పోర్ట్ 80వ స్థానంలో ఉన్నది. ఇండియా పాస్ పోర్ట్ తో 62 దేశాలకు వీసా లేకుండానే వెళ్లవచ్చు.

- భూమిపై 1,25,000 సంవత్సరాల్లో అత్యంత వేడి సంవత్సరంగా 2023 నమోదైంది.
- ఫ్రాన్స్ నూతన ప్రధానిగా గాబ్రియెల్ అట్టల్ నియమితులయ్యారు. ఈ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడు, తొలి గే వ్యక్తిగా అట్టల్ నిలిచారు. పెన్షన్, వలస నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ మాక్రాన్ సర్కార్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ దేశ ప్రధాని పదవికి ఎలిసాబెత్ బోర్న్ రాజీనామా చేయటంతో ఈ మార్పు జరిగింది.
- చంద్రుడిపైకి అమెరికా చేపట్టిన మూన్ మిషన్ విఫలమైంది. ప్రయోగం జరిపిన 24 గంటల్లోనే 'పెరిగ్రిన్ స్పేస్‌క్రాఫ్ట్'లో ఇంధన లీకేజ్ సమస్య తలెత్తినట్టు సైంటిస్టులు గుర్తించారు
- బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ 222 స్థానాల్లో విజయం సాధించినట్లు చీఫ్ ఎన్నికల కమీషనర్ కాజి హబిబుల్ అవాల్ తెలిపారు.
- కుక్క మాంసం తింటే 3 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ దక్షిణ కొరియా కొత్త చట్టం తెచ్చింది.
- ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 81వ 'గోల్డెన్ గ్లోబ్' అవార్డుల్లో హాలీవుడ్ చిత్రం 'ఓపెన్‌హైమర్' నాలుగు విభాగాలలో అవా ర్డులు గెలుచుకుంది. ఈ సినిమా ఉత్తమ నటుడు (సిలియన్ మర్ఫీ), ఉత్తమ దర్శకుడు (క్రిస్టఫర్ నోల న్), ఉత్తమ సహాయ నటుడు (రాబర్ట్ డౌనీ జూని యర్), ఉత్తమ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్) కేటగిరిల్లో ఓపెన్‌హైమర్ అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటిగా కిల్లర్స్ ఆఫ్ ద ఫ్లవర్ మూన్ సినిమా లో నటనకు లిలీ గ్లాడ్‌స్టోన్ కు ఈ అవార్డు దక్కింది.
- బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబుల్ హసన్మగుర 1 నియోజకవర్గం నుంచి గెలుపొందాడు.
- ఈక్వెడార్‌లోని అమెజాన్ అడవుల్లో 3 వేల ఏళ్ల కిందటి మహానగరాన్ని పరిశోధకులు గుర్తించారు.
- తైవాన్ దేశాధ్యక్ష ఎన్నికల్లో చైనాను వ్యతిరేకించే డెమొక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డీపీపీ)కి చెందిన విలియం లై షింగ్-తే ఘన విజయం సాధించారు.
- మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ జసింటో నుయిషితో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ భేటీ జరిగింది. గాంధీనగర్‌లో జరుగుతున్న వైబ్రాంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు మొజాంబిక్ అధ్యక్షుడు గుజరాత్‌కు వచ్చారు.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన కరెన్సీగా కువైట్ దినార్ నిలిచింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక్క దినార్ విలువ 3.25 డాలర్లుగా ఉన్నది.
- పసిడి నిల్వల్లో అమెరికా అగ్రస్థానంలో ఉంది.
- అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో రెండు ప్రభుత్వ పాఠశాలల పాఠ్య ప్రణాళికలో హిందీని ప్రపంచ భాషగా చేర్చారు. అక్కడి హెూర్నర్ మిడిల్ స్కూల్, ఇర్వింగ్టన్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవ త్సరం నుంచి పాఠ్యప్రణాళికలో ప్రయోగాత్మకంగా హిందీని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.
- 20 అంతస్తులు (డెక్స్) కలిగిన అత్యంత విలాస వంతమైన భారీ ఓడ, ప్రపంచంలోనే అతిపెద్ద ఓడగా రికార్డు సృష్టించిన 'ఐకాన్ ఆఫ్ ద సీస్' మొదటి సముద్ర ప్రయాణం ఈనెల 27న మియామి (అమెరికా) నుంచి మొదలుకానున్నది.

దీని వివరాలు.. మొత్తం అంతస్తులు.. 20, పొడవు.. 365 మీటర్లు, గదులు: 2805, ప్రయాణికుల సామర్థ్యం:7,600, పనిచేసే సిబ్బంది: 2,350, నిర్మాణం: రాయల్ కరీబియన్ ఇంటర్నేషనల్‌కంపెనీ, ఇంధనం: ద్రవరూప సహజ వాయువు.

- చందమామపై పరిశోధనలకు జపాన్ ప్రయోగించిన స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్(ఎస్-ఎల్ఐఎం-స్లిమ్) జనవరి 19న చంద్రుడి ఉపరి తలంపై దిగింది. అంతరిక్ష నౌకను 'పిన్‌పాయింట్ టెక్నాలజీ' ఉపయోగించి చంద్రుడి మధ్య రేఖకు దక్షిణంగా సమీపంలోని ఒక బిలం వాలుపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసినట్టు జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ప్రకటించింది. ఈ ఘనత సాధించిన ఐదో దేశంగా జపాన్ నిలిచింది. లక్ష్యానికి 100 మీటర్ల(328 అడుగుల) దూరంలో జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ల్యాండింగ్ ప్రక్రియను చేపట్టిందని రాయిటర్స్ ప్రకటి ంచింది. ఇప్పటికే చంద్రుడి ఉపరితలంపై అంతరిక్ష నౌకను సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన దేశాల జాబితాలో సోవియట్ యూనియన్, అమెరికా, చైనా, భారత్ ఉన్నాయి.
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రామాలయం ఆస్ట్రేలియాలో నిర్మాణం కానుంది. దీని ఎత్తు 721 అడుగులు.
- బలూచిస్థాన్‌లో ఇరాన్ జరిపిన దాడులపై పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఇరాన్‌లోని సియెస్థాన్-బలూ చిస్థాన్ ప్రావి న్స్‌లో ఉగ్రవాదులు తలదాచు కున్నట్టుగా భావిస్తున్న నిర్దిష్ట లక్ష్యాలపై సైనిక దాడులు జరి పింది. ఈ దాడుల్లో నలుగురు పిల్లలు సహా తొమ్మిది మంది మరణించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.



- తొమ్మిదేండ్ల వయసున్న భారత సంతతికి చెందిన ప్రీషా చక్రవర్తి 'ప్రపంచంలో తెలివైన విద్యార్థుల జాబితా'లో చోటు దక్కించుకున్నది. ప్రస్తుతం ఈ బాలిక అమెరికాలోని కాలిఫోర్నియాలో గ్రేడ్ 3 చదువుతున్నది.
- ప్రపంచంలో రెండవ ఉత్తమ నాన్ ఆల్కహాలిక్ పానీయంగా మసాలా ఛాయ్ ఎంపికైంది.
- దేశ రాజ్యాంగాన్ని మార్చేయాలని ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. దక్షిణ కొరి యాను నెంబర్ వన్ శత్రుదేశంగా ఆ రాజ్యాంగంలో పేర్కోవాలని కిమ్ ఆదేశించారు. కొరియా ద్వీపకల్ప ఏకీకరణ సమయంలో నిర్మించిన రీయునిఫికేషన్ స్థూపాన్ని కూల్చివేయాలని కిమ్ పేర్కొన్నారు. నార్త్ కొరియా రాజధాని ప్యోంగ్ యాంగ్‌లో ఆ స్థూపాన్ని కిమ్ తండ్రి నిర్మించారు.
- ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) లో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు.
- అంగారక గ్రహంపై పరిశోధనలకు మూడేళ్ల క్రితం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ పంపిన, ఇతర గ్రహంపై ఎగిరిన తొలిహెలికాప్టర్‌గా చరిత్ర సృష్టిం చిన 'ఇంజెన్యూటీ' ప్రస్తుతం ఎగరలేని స్థితిలో ఉన్నట్టు నాసా ప్రకటించింది. ఈ నెల 18న దీన్ని అత్యవ సరంగా ల్యాండింగ్ చేస్తుండగా రోటర్ బ్లేడ్లు దెబ్బ తినడమే ఇందుకు కారణమని వెల్లడించింది. 'పర్సె వరెన్స్' రోవర్ ద్వారా 2021 ఫిబ్రవరిలో అంగారక గ్రహంపైకి చేరిన ఈ హెలికాప్టర్ ఇప్పటివరకు అరుణ గ్రహ వాతావరణంలో 72 సార్లు ఎగిరింది.
- మహిళను దారుణంగా చంపిన కేసులో అమెరికాకు చెందిన కెన్నెత్ యుగెన్ స్మిత్ (58) కి ప్రపంచంలోనే తొలిసారిగా నైట్రోజన్ గ్యాస్ ద్వారా మరణ శిక్ష అమలుచేశారు.
- సామాజిక మాధ్యమం వినియోగంపై మార్గదర్శకాలు జారీచేసిన తొలిఅమెరికన్ నగరంగా న్యూయార్క్ నిలి చింది.సోషల్‌మీడియా ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ (ఎక్స్),యూట్యూబ్, వాట్సాప్ వంటి వేదికల మాన సిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతు న్నదని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. వీటిని పరిగణనలోకి తీసుకొన్న అమెరికాలోని న్యూయార్క్ సోషల్ మీడియాను పొగాకు, గన్స్‌లాగా ప్రజారోగ్యా నికి ప్రమాదకరమని అధికారికంగా ప్రకటించింది.
- ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు.
- మహిళల సింగిల్స్ ఫైనల్లో సబలెంక (బెలారస్) 6-3, 6-2తో జెంగ్ (చైనా)పై విజయం సాధించింది.
- 'టైమ్ ఔట్' విడుదల చేసిన ప్రపంచంలో టాప్-50 నగరాల జాబితాలో ముంబై పన్నెండో స్థానంలో ఉంది. భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం ముంబై మాత్రమే

# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం


- భారత్ నుంచి అత్యధిక గ్రాంట్లు, రుణాలు పొందిన దేశంగా భూటాన్ నిలిచింది.
- చందమామ అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా కుంచించుకుపోతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏర్పడే సంకోచాలతో చంద్రుడి ఉపరితలంపైనా ముడతలు పడుతున్నాయి. సాంకేతిక పరిభాషలో 'పీడన భ్రంశం'గా పిలిచే ఈ ముడతలు ప్రాథమికంగా చంద్రుడి భౌగోళిక స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. గత కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ మైనపు బొమ్మను న్యూయార్క్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ఆవిష్కరించారు.
- స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మనిషి మెదడులో విజయవంతంగా చిప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు పార్కిన్‌సన్ వంటి వ్యాధులను నివారించే దుకు మాన వుడి మెదడులో చిప్ అమర్చినట్లు టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్ తెలిపారు.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తోషఖానా అవినీతి కేసులో కోర్టు 14 ఏళ్ల జైలుశిక్షను విధించింది.
- అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ చైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (74) మరోసారి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పటివరకు ఆ స్థానంలో ఉన్న స్పేస్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని బెర్నార్డ్ దక్కించుకున్నట్టు ఫోర్బ్స్ వెల్లడించింది.
- 115 దేశాలకు చెందిన క్యాన్సర్ రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. కేవలం 39 శాతం దేశాలు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మందిలో కొత్తగా క్యాన్సర్‌ను గుర్తించారు. 97 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు.
- గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) విండ్‌హోక్‌లోని లేడీ పోహంబా ఆస్పత్రిలో కన్నుమూశారు.
- ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న మరణాల్లో 24% పర్యావరణ మార్పుల కారణంగానే జరుగుతున్నాయి అని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా చనిపోతున్న ప్రతి నలుగురు లో ఒకరు కాలుష్యం కారణంగానే అని తాజా సర్వే రిపోర్ట్ పేర్కొంది.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రాజధాని అబుదాబిలో సుమారు 27 ఎకరాల్లో ఏడు గాలి గోపురాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీఏపీఎస్ ఆలయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ దేవాలయం అరబ్ దేశాల్లోనేగాక మిడిల్ ఈస్ట్‌లోనే అతిపెద్ద దేవాలయం.
- వెయ్యి డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే మెటీరియల్‌ను కొరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసింది. విమాన యానం, అంతరిక్ష ప్రయోగాలు, సోలార్ ప్యానెల్ తయారీ.. తదితర వాటిల్లో కొత్త మెటీరియల్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. టంగ్‌స్టన్, నికెల్, టైటానియం నైట్రేడ్ లోహాలతో తయారైన ఈ కొత్త మెటీరియల్.. అత్యధిక వేడి, అతినీల లోహిత కిరణాల రేడియేషన్‌ను తట్టుకోగలదని పరిశోధకుల బృందం తెలిపింది.
- భారతీయులకు వీసా మినహాయింపు ఇచ్చే దేశాల జాబితాలో తాజాగా ఇరాన్ చేరింది.
- భారత్-మయన్మార్ మధ్య ఉన్న 1,643 కిలోమీటర్ల సరిహద్దులో కంచె ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు భారత హోం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.
- ఆఫ్రికన్ దేశం జాంబియా కలరా కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. వేలాది మంది ప్రజలు ఈ అతిసార వ్యాధి బారినపడ్డారు.
- ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలలో భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.
- ఆస్ట్రేలియా సెనేట్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తిగా వరుణ్ ఘోష్ రికార్డు సృష్టించారు.
- పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ చరిత్ర సృష్టించింది. గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో కొత్త చరిత్రను లిఖించింది. బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఆమె నాలుగోసారి కైవసం చేసుకున్నది. గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో మిడ్‌నైట్స్ ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది.
- పాకిస్థాన్‌లో నేషనల్ అసెంబ్లీ, ప్రావిన్షియల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ రాలేదు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతు ఇస్తున్న స్వతంత్ర అభ్యర్థులు 93 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. నవాజ్ షరీఫ్ సారధ్యంలోని పాకిస్థాన్



ముస్లింలీగ్, నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ 75 సీట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పాక్ జనరల్ అసెంబ్లీలో 134 స్థానాల్లో మెజారిటీ అవసరం.
- పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు పీపీపీ, పీఎం ఎల్-ఎన్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. సంయుక్త మీడియా సమావేశంలో పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో-జర్దారీ, పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ (72) ప్రధాని పదవిని చేపడతారని చెప్పారు. పీపీపీ కో-చైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ (68) దేశాధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలిపారు.
- అమెరికాలో న్యూయార్క్‌లోని తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారతీయ మూలాలున్న సంకేత్ జయేశ్ బల్సారా నియమితులయ్యారు.
- చిన్నారిపై లైంగిక దాడి జరిగిన కేసులో ఓ నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రతిపక్షాల విమర్శలతో ఆ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేశారు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వవిజేతలుగా నిలిచింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ మహిళల 66 కిలోల కేటగిరీలో భారత బాక్సర్ అరుంధతి , పురుషుల 48 కేజీలలో బరుణ్ సింగ్, రజత పతకాలు సాధించారు. పంగల్ 51 కిలోల పోరులో స్వర్ణ పతకం సాధించాడు. 57 కిలోల విభాగంలో సచిన్ పసిడి పతకం సాధించాడు.
- యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేశాధినేతల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. భారతదేశంలో 78 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటుండగా.. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో ప్రెసిడెంట్ మాన్యుయెల్ లోపేజ్ ఒబ్రాడోర్ నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 65 శాతం మంది ప్రజలు ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది తిరస్కరిస్తున్నారు. ఆ తర్వాత 63 శాతం రేటింగ్‌తో అర్జెంటీనా ప్రధాని జావీర్ మిలే మూడో స్థానంలో, 52 శాతం రేటింగ్‌తో పోలాండ్‌కు చెందిన డొనాల్డ్ టస్క్ నాలుగో స్థానం, స్విట్జర్లాండ్ ప్రధాని వియోలా అమ్‌హార్డ్ 51 శాతం రేటింగ్‌తో ఐదో స్థానంలో నిలిచారు. బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ జాబితాలో 11వ స్థానంలో నిలిచారు.
- ప్రపంచంలో తొలిసారిగా కలపతో తయారుచేసిన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా), జపాన్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ(జాక్సా) ప్రణాళికలు రూపొందించాయి.
- మెదడు సంకేతాల్ని చదివే ఒక స్మార్ట్‌బ్యాండ్‌ను తీసుకొస్తున్నట్టు ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించారు.
- ప్రపంచంలోనే అతి పొడవైన వ్యక్తి సుల్తాన్ కోసెన్(8 అడుగుల 2.8 అంగుళాలు), పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే(2 అడుగుల 0.75 అంగుళాలు) అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుర్కియేకు చెందిన సుల్తాన్, భారత్‌కు చెందిన జ్యోతి ఒక ప్రాజెక్టుపై చర్చించేందుకు కలిశారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.
- భారత సంతతి బ్రిటన్ పౌరుడు, మీడియా ప్రముఖుడు డాక్టర్ సమీర్‌షా 'బీబీసీ' చైర్మన్‌గా ఎంపికయ్యారు.
- భారతీయుల కోసం దుబాయ్ ఐదేళ్ల మల్టిపుల్ ఎంట్రీ వీసాను ప్రవేశపెట్టింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో సోషల్ మీడియాపై కొత్త చట్టాన్ని రూపొందించారు. 16 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఆ కొత్త బిల్లు ప్రకారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను వాడరాదు. ఆన్‌లైన్ వల్ల పిల్లల మానసిక స్థితి ప్రభావం పడకుండా ఉండేందుకు ఫ్లోరిడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.
- ఎలిజబెత్-2 రాణి వాడిన ఈ రేంజ్ రోవర్ కారును భారత వాణిజ్యవేత్త, పూనావాలా గ్రూప్ ఎండీ యోహాన్ పూనావాలా సొంతం చేసుకున్నారు.
- భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ.. చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు సమాచారం. ఫలితంగా ఇక్కడి సముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుంది. ఈ తరహా చైనా నౌకలు గతేడాది వరకు శ్రీలంకలో లంగరేశాయి. కానీ, ఈ సారి కొలంబో ఇందుకు అంగీకరించలేదు.
- పాకిస్థాన్ ప్రధానమంత్రిగా షెహబాజ్ షరీఫ్ రెండోసారి ఎన్నికయ్యారు. పాక్ జాతీయ అసెంబ్లీలో 336 మంది సభ్యులు గల సభలో పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్(పీఎంఎల్-ఎన్) అభ్యర్థి షెహబాజ్ షరీఫ్ 201 ఓట్లు సాధించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అభ్యర్థి ఒమర్ అయూబ్ ఖాన్‌కు 92 ఓట్లు వచ్చాయి. దీంతో పాకిస్థాన్ 24వ ప్రధానమంత్రిగా 72ఏళ్ల షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



- చైనాలో మరో అత్యాధునిక, సూపర్ సోనిక్ అల్ట్రా హైస్పీడ్ ట్రైన్‌ను అభివృద్ధి చేశారు . ఆకృతిలో రైలును పోలి, వేగంలో విమానానికి తీసిపోని ఈ ట్రైన్‌కు 'టీ-ఫ్లైట్'గా నామకరణం చేశారు. దీనికి చక్రాలు ఉండవు. ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ శక్తితో ట్రాక్‌పై గాలిలో తేలియాడుతూ నడుస్తుంది. వుహాన్ నుంచి బీజింగ్ (వెయ్యి కిలోమీటర్లు)కు అరగంటలో చేరుకొంటుంది. రైలుకు అవసరమైన శక్తిని సోలార్ ప్యానెల్స్ అందిస్తాయి. ఈ రైలు ప్రస్తుత వేగం గంటకు 623 కి.మీ అప్‌గ్రేడేషన్ అయ్యాక గంటకు 2 వేల కి.మీ వరకు ఉంటుంది. టీ-ఫ్లైట్ ప్రత్యేక ట్యూబ్ గుండా ప్రయాణిస్తుంది.
- వివిధ రంగాలలో చేపట్టిన దాతృత్వ కార్యక్రమాలకు ప్రముఖ దాత, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌కు ప్రతిష్ఠాత్మకమైన కేఐఎస్ఎస్ (కిస్) మానవతా అవార్డు-2023ను ప్రదానం చేసింది.
- గాజా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న 100 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా, 740 మంది గాయపడ్డారు.
- భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారం వరించింది.
- సీనియర్ పీఎంఎల్-ఎన్ నాయకురాలు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్(50) పంజాబ్ ప్రావిన్స్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారు
- ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మొహమ్మద్ సయ్యే రాజీనామా చేశారు.
- 'సజాతి ధ్రువాలు వికర్షించుకుంటాయి.. విజాతి ధ్రువాలు ఆకర్షించుకుంటాయి' అనేది ఇంతకాలంగా భౌతిక శాస్త్రంలో ఉన్న ప్రాథమిక సిద్ధాంతం. అయితే, ఇప్పుడు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు ఈ సిద్ధాంతం తప్పని రుజువు చేస్తున్నారు. సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నట్టు పరిశోధకులు తేల్చారు. ద్రావకంలో ఒకే రకంగా చార్జ్ చేసిన సజాతి కణాలు కూడా పరస్పరం ఆకర్షిస్తాయని తేలింది. ద్రావకం స్వభావం, ఆమ్లత్వాన్ని బట్టి ఇది ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. నీటిలో విజాతి కణాలు సమూహంగా ఏర్పడితే, ఇథనాల్‌లో సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నాయి. ఈ అధ్యయన వివరాలు నేచర్ నానోటెక్నాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం



- కెనడా మాజీ ప్రధాని బ్రియాన్ ముల్రోనీ (84)(Brian Mulroney) కన్నుమూశారు.
- నాటో కూటమిలో 32వ సభ్యదేశంగా స్వీడన్ అధికారికంగా చేరింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరగడంతో దశాబ్దాల తటస్థ వైఖరికి ముగింపు పలుకుతూ స్వీడన్ నాటోలో చేరింది. గతేడాది నాటో కూటమిలో ఫిన్లాండ్ చేరిక తర్వాత ఇప్పుడు స్వీడన్ చేరింది.
- పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ మంత్రిగా సర్దార్ రమేశ్ సింగ్ అరోరా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో దేశ విభజన తర్వాత పాక్‌లో ఈ పదవిని చేపట్టిన తొలి సిక్కు నేతగా నిలిచారు.
- ఫ్రాన్స్ పార్లమెంట్ అబార్షన్ హక్కును రాజ్యాంగంలో చేర్చింది.
- ఇంగ్లండ్ స్టార్ పేసర్ జేమ్ అండర్సన్ టెస్టు క్రికెట్ చరిత్రలో 700 వికెట్ల మైలురాయిని చేరుకున్న తొలి పేసర్‌గా రికార్డుల్లోకెక్కాడు. భారత్‌తో ఐదో టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను ఔట్ చేయడం ద్వారా అండర్సన్ ఈ ఫీట్ అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్టుల్లో మురళీధరన్(800), షేన్‌వార్న్(708) తర్వాత మూడో స్థానంలో నిలిచాడు.
- అంతర్జాతీయ వాణిజ్యంలో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్, ఇండోనేషియా కేంద్ర బ్యాంకుల మధ్య ఒప్పందం కుదిరింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్, బ్యాంక్ ఇండోనేషియా గవర్నర్ పెర్రీ వార్జియో ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం భారత దేశం, ఇండోనేషియాలోని సంస్థల మధ్య వ్యాపారం చేసేటప్పుడు భారతీయ రూపాయి, ఇండోనేషియా రూపాయి కరెన్సీని ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తుంది.
- భారత్-చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన వ్యూహాత్మక సేలా టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ టన్నెల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని చైనా సరిహద్దు ప్రాంతమైన వ్యూహాత్మక తవాంగ్ రీజియన్‌కు అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ కనెక్టివిటీ కల్పిస్తుంది. బలిపారా-చారిదౌర్-తవాంగ్ రోడ్డులో మంచు, కొండ చరియలు విరిగిపడటం వంటి సవాళ్లను అధిగమించే లక్ష్యంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ప్రపంచంలోనే అధిక ఎత్తులో నిర్మించిన అత్యంత పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా సేలా గుర్తింపు పొందింది. టన్నెల్-1 980 మీటర్ల పొడవు , టన్నెల్-2 రెండు లైన్లతో (ఒకటి ట్రాఫిక్, మరొకటి అత్యవసర సర్వీసులకు) 1,555 మీటర్ల పొడవు, ఈ రెండు టన్నెళ్ల మధ్య లింకు రోడ్డు పొడవు 1,200 మీటర్లు ఉంటుంది.
- ప్రపంచ సుందరి కిరీటాన్ని చెక్ రిపబ్లిక్ అందగత్తె క్రిస్టినా పిస్కోవా(24) దక్కించుకున్నారు. భారత్‌కు చెందిన సిని శెట్టి గ్రాండ్ ఫినాలేలో నిష్క్రమించారు. ముంబై బీకేసీలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈపోటీలు జరిగాయి.
- సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక అమెరికాలోని లాస్ ఏంజిల్స్ డాల్బీ థియేటర్ వేదికగా (96వ అకాడమీ అవార్డుల కార్యక్రమం) జరిగింది.

**అవార్డుల వివరాలు**

- ఉత్తమ నటుడు: కిలియన్ మర్ఫీ (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ చిత్రం: (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ దర్శకుడు : క్రిస్టోఫర్ నోలన్ (ఓపెన్‌హైమర్)
- ఐక్యరాజ్యసమితికి (ఐరాస) అనుబంధంగా పనిచేస్తున్న వెల్‌బీయింగ్ రిసెర్చ్ సెంటర్ 'వరల్డ్ హ్యాపీనెస్' రిపోర్ట్ విడుదల చేసింది. 143 దేశాలకు ఇచ్చిన ర్యాంకుల్లో భారత్ 126వ స్థానంలో నిలిచింది. ఫిన్లాండ్ ఏడోసారి తొలి ర్యాంకు సాధించి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా రికార్డు సృష్టించింది. తాలిబన్ల పాలనలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ జాబితాలో 143వ ర్యాంకుతో అట్టడుగున నిలిచింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద్రూక్ గ్యాల్పో'ను మోదీకి అందజేశారు. ఈ అవార్డును మోదీకి 2021లోనే ప్రకటించారు.
- ఐరిష్ ప్రధానమంత్రి, భారత సంతతికి చెందిన లియో వరాద్కర్ ప్రధాని పదవికి, తన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.
- మయన్మార్‌కు ప్రస్తుతం భారత్ రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ రష్యాకు తదుపరి భారత రాయబారిగా నియమితులయ్యారు.
- 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ కంపెనీ ప్రాజెక్టు విజయవంతమైంది. పక్షవాత రోగి నొలండ్ అర్బాగ్ తన మెదడులోని చిప్ సాయంతో మొదటిసారిగా ట్వీట్ చేశారు.
- చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్‌కు అధికారికంగా 'శివశక్తి' పాయింట్ అని పేరు పెట్టేందుకు పారిస్‌లోని ఐఏయూ ఈ నెల 19న ఆమోదం తెలిపినట్లు ప్లానెటరీ నామినక్లేచర్ గెజిట్ వెల్లడించింది.
- అమెరికా బాల్టిమోర్‌లో ఫ్రాన్సిస్ స్కాట్‌కీ వంతెనను వాణిజ్య నౌక ఢీకొట్టడంతో కూలిపోయింది.
- ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంతో పాలస్తీనాలోని గాజా స్ట్రిప్‌లో విధ్వంసం నెలకొంది. ఓ వైపు పౌరుల మరణాలు, మరోవైపు ఆకలి కేకలతో గాజాలో పరిస్థితి దయనీయంగా మారింది. ఎయిర్‌డ్రాప్ ద్వారా జారవిడిచిన ఆహారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నించి 18 మంది ప్రాణాలు కోల్పోయారు.



- 19 ఎఫ్ఐవీ మారా ఇమోవిస్ అని పిలవబడే నెల్లూరు జాతికి చెందిన ఆవు బ్రెజిల్ వేలంలో4.8 మిలియన్ అమెరికన్ డాలర్లకు అమ్ముడుపోయింది. ఇది భారత కరెన్సీ ప్రకారం రూ.40 కోట్లు.
- ఇస్లామిక్ దేశం సౌదీ అరేబియా ఆ దేశ చరిత్రలోనే తొలిసారి అంతర్జాతీయ వేదికగా జరిగే అందాల పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం రుమీ అల్కాహ్తానీ అనే 27 ఏళ్ల అందాల భామను ఎంపిక చేసింది.
- భారత సంతతికి చెందిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త డాక్టర్ టీఎన్ సుబ్రమణ్యం(76) అమెరికాలోని మిషిగన్‌లో కన్నుమూశారు. ఈయన అమెరికా ఆటోమొబైల్ దిగ్గజం జనరల్ మోటార్స్ కోసం ప్రారంభించిన 'రూట్ వన్ కంపెనీ' సృష్టికర్త .
- తమ కంపెనీ సీఈవో దేవ్ కల్హౌన్ పదవి నుంచి వైదొలగనున్నారని విమానయాన దిగ్గజం బోయింగ్ ప్రకటించింది.
- అచ్చం మనుషుల చెవిలానే ఉండే చెవి రెప్లికా (ప్రతిరూపం)ను అమెరికాలోని వెయిల్ కార్నెల్ మెడిసిన్, కార్నెల్ ఇంజినీరింగ్‌కు చెందిన శాస్త్రవేత్తలు సృష్టించారు.



- ప్రముఖ కాగ్నిటివ్ సైకాలజిస్ట్, నోబెల్ అవార్డు గ్రహీత డానియెల్ కాహ్నెమాన్ (90) కన్నుమూశారు. మనుషులు నిర్ణయాలు తీసుకునే విధానంపై లోతైన పరిశోధనలు చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.
- ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ఆకలి కోరల్లో చిక్కుకోగా, మరోవైపు ఆహారంలో 19 శాతం (2022లో) వృథా అయ్యిందని ఐక్యరాజ్యసమితి 'ఫుడ్ వేస్ట్ ఇండెక్స్' నివేదిక పేర్కొన్నది.
- పాకిస్థాన్‌లో అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లోని ఖైబర్ పఖ్తున్‌క్వా ప్రావిన్స్‌లోని లాండి కోటల్ బజార్ పట్టణంలో పురాతన హిందు ఆలయం కూల్చివేశారు. ఈ ప్రాంతంలో వాణిజ్య సముదాయం నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారు.
- 2022లో అత్యధిక హెపటైటిస్ (కాలేయ వాపు) కేసులు నమోదైన దేశాల జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉన్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడించింది.
- పెరూకు చెందిన 124 ఏళ్ల మార్సెలీనా అబద్ ప్రపంచంలోనే అత్యధిక వయసున్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత పీటర్ హిగ్స్(94) కన్నుమూశారు.
- జపొరిజ్జియా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌పై డ్రోన్ దాడిపట్ల ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది.
- ఏటీపీ టూర్స్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకు సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగా జొకోవిచ్ నిలిచాడు.
- పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో సభ్యురాలిగా బెనజీర్ భుట్టో కూతురు అసీఫా భుట్టో జర్దారి ప్రమాణ స్వీకారంచేశారు.
- 2023లో ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే టాప్ టెన్ ఎయిర్ పోర్ట్స్ జాబితాను ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికాలో గల అట్లాంటా ఎయిర్ పోర్ట్ తొలి స్థానం దక్కించుకుంది. ఆ తర్వాత దుబాయ్, డల్లాస్/ పోర్ట్ వర్త్, లండన్, యుకే, టోక్యో, జపాన్, డెన్వార్ అమెరికా, ఇస్తాంబుల్- టర్కీ, లాస్ ఏంజెల్స్, చికాగో వరసగా ఉన్నాయి. రద్దీగా ఉండే ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ పదో స్థానంలో నిలిచింది.
- పాకిస్థానీ మహిళ జీనత్ వహీద్ (27) ఆరుగురు బిడ్డలకు జన్మనిచ్చారు. వీరిలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు.
- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు నాయకత్వం లోని 'పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్' (పీఎన్‌సీ) మాల్దీవులు పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 93 స్థానాలున్న మాల్దీవులు పార్లమెంట్ (మజ్లిస్)కు జరిగిన ఎన్నికలలో ప్రకటించిన 86 స్థానాల్లో 66 స్థానాల్ని పీఎన్‌సీ కైవసం చేసుకుంది.
- పాకిస్థాన్‌కు రహస్యంగా బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ అందజేసిన మూడు చైనీస్ కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించింది. జియాన్ లాంగ్డే టెక్నాలజీ డెవలప్మెంట్, తియాంజిన్ క్రియేటివ్ సోర్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్, గ్రాన్‌పెక్ట్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు బెలారస్‌కు చెందిన మిన్స్క్ వీల్ ట్రాక్టర్ కంపెనీపై ఆంక్షలు విధించారు.
- క్రైస్తవం, ఇస్లాం, జుడాయిజం కలయికతో కొత్త మతాన్ని ఏర్పాటు చేశారు. దీనికి 'అబ్రహమిక్'గా నామకరణం చేశారు.
- మహిళల వన్డే క్రికెట్‌లో శ్రీలంక క్రికెటర్ చమరీ ఆటపట్టు దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 139 బంతుల్లో 195 నాటౌట్ (26ఫోర్లు, 5 సిక్స్‌లు) పరుగులు చేసింది.
- ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని దుబాయ్‌లో నిర్మించబోతున్నారు. 35 బిలియన్ డాలర్ల (రూ.2.9 లక్షల కోట్లు) ఖర్చుతో 'అల్ మక్తోమ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' నిర్మాణాన్ని చేపడుతున్నారు.
- చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధన కేంద్రం నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నట్లు చైనా ప్రకటించింది. 2035 నాటికి ఈ ప్రాజెక్ట్ తొలి దశను పూర్తి చేయాలని భావిస్తున్నారు.
- కొవిషీల్డ్ కొవిడ్ టీకాతో దుష్ప్రభావాలు తలెత్తడం నిజమేనని టీకా తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా తొలిసారి కోర్టులో అంగీకరించింది.
- క్యూబాలో నగదు సంక్షోభం ఏర్పడింది.
- అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన అందాల పోటీల్లో పాల్గొన్న అర్జెంటీనాకు చెందిన 60 సంవత్సరాల అలెజాండ్రా మారిసా రోడ్రిగ్జ్ కిరీటం దక్కించుకుంది. ఆమె వృత్తిరీత్యా న్యాయవాది, జర్నలిస్ట్.
- స్వలింగ సంపర్క సంబంధాలను నేరంగా పరిగణిస్తూ ఇరాక్ పార్లమెంట్ ఒక చట్టాన్ని ఆమోదించింది. దీనిని ఉల్లంఘించిన వారికి 15 ఏళ్ల గరిష్ఠ కారాగార శిక్ష విధిస్తారు.
- నైజీరియాలోని దేశ రాజధాని అబూజ సమీపంలోని సులేజాలో జైలు నుంచి 118 మంది ఖైదీలు పరారయ్యారు.
- అర్జెంటినాలో భారీ రాక్షసబల్లి(డైనోసార్) ఆనవాళ్లను పరిశోధకులు గుర్తించారు.
- అమెరికా పౌరసత్వాన్ని పొందడంలో మెక్సికన్ల తర్వాత భారతీయులు రెండో స్థానంలో నిలిచారు. మొత్తం 66 వేల మంది భారతీయులకు అమెరికా పౌరసత్వం ఉంది.
- కువైట్‌లో తొలిసారిగా హిందీలో రేడియో ప్రసారాలు ప్రారంభమయ్యాయి.
- 2023లో 59 దేశాల్లో దాదాపు 282 మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆకలిని ఎదుర్కొన్నారని ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్' తెలిపింది. ఈ సంఖ్య 2022 కంటే 2.4 కోట్లు ఎక్కువ ఉంది.

ఆహార సంక్షోభంపై గ్లోబల్ రిపోర్ట్ ప్రకారం ఆకలితో అలమటిస్తున్న వారిలో పిల్లలు, మహిళలు ఎక్కువగా ఉన్నారని వెల్లడించింది. 32 దేశాలలో 36 మిలియన్లకు పైగా ఐదేళ్లలోపు పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక తెలిపింది. మొత్తంగా 2023లో పోషకాహార లోపం పరిస్థితి మరింత దిగజారింది. దీనికి రెండు కారణాలు ఉన్నాయని, వాటిలో మొదటిది దేశాల మధ్య యుద్ధం, రెండవది ప్రకృతి వైపరీత్యాల కారణంగా పెరిగిన స్థానభ్రంశమని చెప్పింది.

- ప్రపంచంలో తీవ్రమైన ఆకలితో బాధపడుతున్న మొదటి 10 దేశాల సంఖ్య, ఆ దేశం ఆకలితో బాధపడుతున్న వ్యక్తుల (మిలియన్లలో) వివరాలు..

| | | | |
|---|---|---|---|
| 1. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో | 25.8 | | |
| 2. నైజీరియా 24.8 | | 3. సుడాన్ | 20.2 |
| 4. అఫ్గనిస్తాన్ 19.9 | | 5. ఇథియోపియా | 19.7 |
| 6. యెమెన్ | 18.0 | 7. సిరియా | 12.8 |
| 8. బంగ్లాదేశ్ 11.9 | | 9. పాకిస్తాన్ | 11.8 |
| 10. మయన్మార్ 10.6 | | | |

సూర్య



# కరెంట్ అఫైర్స్

## జాతీయం

- ఈ సంవత్సరం ఐదుగురు ప్రముఖులకు భారతరత్న అవార్డులను ప్రకటించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరీ ఠాకూర్, దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు మరణానంతరం ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి మార్చి 31న భారతరత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు.
- నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగరియ ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా నియమితులయ్యారు.రిత్విక్ రంజనమ్ పాండేను ఆర్థిక సంఘం సెక్రెటరీగా నియమించారు. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో తీసుకొచ్చిన నీతి ఆయోగ్‌కు తొలి ఛైర్మన్‌గా అరవింద్ పనగరియను 2015లో నియమించారు.
- అయోధ్యలో కొత్తగా నిర్మించిన 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధాని మోదీ డిసెంబరు 30న ప్రారంభించారు. అయోధ్యలో పునర్ నిర్మించిన అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు.
- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కు తొలి మహిళా చీఫ్‌గా నీనా సింగ్ నియమితులయ్యారు.
- భారత మాజీ నేవీ అధికారులు 8 మందికి విధించిన మరణ శిక్షను ఖతార్ కోర్టు రద్దు చేసింది.
- స్టెల్త్ గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్ 'ఐఎన్ఎస్ ఇంఫాల్' నేవీ అమ్ములపొదిలోకి చేరింది. దీని పొడవు 163 మీటర్లు. బరువు 7,400 టన్నులు.
- బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు బదులుగా పార్లమెంటు ఇటీవల ఆమోదించిన మూడు నేర బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య చట్టం చట్టాలుగా మారాయి. భారత శిక్షా స్మృతి, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ సాక్ష్యాధార చట్టం, 1872లకు బదులుగా వీటిని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.
- ఇండియాలోనే అతి పొడవైన ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనవరి 12వ తేదీన ప్రారంభించారు.
- బ్రిటన్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీబీఈ (కమాండర్ ఆఫ్ ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్) అవార్డు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ కన్నెగంటి చంద్రకు దక్కింది. ఈ అవార్డు భారతదేశంలో పద్మ పురస్కారంతో సమానం.
- 2024లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక 109వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగరం వేదిక కానున్నది.
- భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన సరికొత్త రైలు మాల్దా (పశ్చిమ బెంగాల్) - బెంగ ళూరు మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్‌కు మొత్తం 32 స్టాపులు ఉండగా, ఒక్క ఏపీలోనే 14 స్టేషన్లలో ఆగుతుంది.
- కేరళ యువతి సుచేత సతీశ్ 140 భాషల్లో పాట పాడి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు.
- దుబాయ్‌లో జరుగుతున్న బ్యాడ్మింటన్ ఏషియా చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి -చిరాగ్ శెట్టి జోడి ఫైనల్‌లో ప్రపంచ నంబర్ 8 ర్యాంకర్లయిన మలేసియాకు చెందిన యెన్ సిన్-టెయో ఈ యి జంటపై చారిత్రక విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.
- ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించి, అక్కడి సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు తమ లిస్టులో లక్షద్వీప్‌ను చేర్చు కోవాలని సూచిస్తూ ఫొటోలను షేర్ చేశారు. ఈ పోస్ట్‌పై మాల్దీవుల మంత్రులు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ప్రధానిని ఇజ్రాయెల్ పప్పెట్‌గా అభివర్ణిస్తూ ఓ మంత్రి దుర్భాషలు చేశారు. భారత్‌ను ఆవు పేడతో పోల్చారు. దీనిపై దుమారం రేగింది.
- బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్, శివసేన ఎంపీ శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, బీజేపీ ఎంపీ సుధీర్ గుప్తా, ఎన్సీపీ ఎంపీ అమోల్ రాంసింగ్ కొల్హే, కాంగ్రెస్ ఎంపీ రాజ్ శర్మ సహా ఐదుగురు లోక్‌సభ సభ్యులు ఈ ఏడాది సంసద్రత్న అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపీల సమగ్ర పనితీరును పరిశీలించి పార్లమెంట్‌లో ప్రతిభ కనబర్చిన సభ్యులను ప్రతి ఏడాది ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. చెన్నైకు చెందిన ప్రైమ్ ఫౌండేషన్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో 2010లో ఆయన చేతుల మీదుగానే ఈ అవార్డులను ప్రారంభించింది.
- ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడోసారి 2వేల పరుగులు స్కోర్ చేసి అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.
- అంతరిక్ష పరిశోధనలో మరో ప్రతిష్టాత్మక మిషన్ 'గగన్‌యాన్'ను 2025లో చేపడుతున్నట్టు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. తుది ప్రయోగానికి ముందు రోబో 'వ్యోమిత్ర'ను రోదసిలోకి పంపుతామన్నారు
- సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి పంపిన ఆదిత్య ఎల్-1 లక్ష్యాన్ని చేరుకుంది. గత ఏడాది సెప్టెంబర్ 2న సూర్యుడి దిశగా మొదలైన ఆదిత్య ప్రయాణం, దాదాపు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో వున్న లగ్రాంజ్ పాయింట్‌ను చేరుకుంది. 126 రోజుల తర్వాత హ్యాలో కక్ష్యలోకి ప్రవేశించింది.
- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దానిపై ప్రజలు సలహాలు, సూచనలు పంపాలంటూ విజ్ఞప్తి చేశారు.
- మహారాష్ట్ర తొలి మహిళా డీజీపీగా రష్మీ శుక్లా నియమితులయ్యారు.
- ఇస్రో భారీ సమాచార ఉపగ్రహం 'జీశాట్-20' ప్రయోగాన్ని నిర్వహించేందుకు అమెరికన్ ప్రైవేట్ సంస్థ 'స్పేస్ ఎక్స్' సహాయం తీసుకుంటోంది.
- కర్ణాటక శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన రామ్ లల్లా విగ్రహం అయోధ్య మందిరంలో ప్రతిష్టించనున్నారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆధార్ ఆధారిత(ఏబీపీఎస్) విధానంలో జరగనున్నాయి.
- ప్రభుత్వ సేవల డిజిటల్ యాక్సెస్ కోసం రూపొందించిన కే-స్మార్ట్ యాప్‌ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు
- 2024 సంవత్సరం తొలిరోజునే భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్స్‌పోశాట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల (బ్లాక్‌హోల్) అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం రోదసీ లోకి దూసుకెళ్లిన వాహకనౌక 21.5 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి అత్యాధునిక ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని ప్రవేశ పెట్టింది. దీంతోపాటు మరో పది ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లింది.
- దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబర్చిన పోలీస్ స్టేషన్‌గా రాజేంద్రనగర్ పీఎస్ నిలిచింది.
- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని పాటిగడ్డ మీద కొత్తరాతియుగం రాతి మొద్దు కత్తి ఆనవాళ్లు లభించాయి.
- మహారాష్ట్రలో నిర్మితమైన దేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెనను ప్రధాని మోదీ జనవరి 12న ప్రారంభించారు. 21.8 కిలోమీటర్ల పొడవుండే ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్(ఎంటీహెచ్ఎల్) ముంబైలోని సేవ్రి, రాయగఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతుంది. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంతెనకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయీ పేరుమీదుగా 'అటల్ సేతు' అని నామకరణం చేశారు.




- కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర పేరుతో మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు పాదయాత్ర చేయనున్నారు. డిసెంబరు 14న మణిపూర్‌లోని థౌబల్ జిల్లాలో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది. 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలు, 100 లోక్ సభ స్థానాలు, 377 అసెంబ్లీ స్థానాల మీదుగా ఈ యాత్ర సాగు తుంది. మొత్తంగా 67 రోజుల్లో 6700 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు భారత్ జోడో పేరుతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఆయన యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే.
- దేశంలో ఎక్కువ ప్రైవేట్ కార్లు ఉన్న నగరంగా 23.1 లక్షల ప్రైవేట్ కార్లతో బెంగళూరు నగరం ఈ ఘనత దక్కించుకుంది. 2023 మార్చి 31 నాటికి ఢిల్లీ 20.7 లక్షల ప్రైవేట్ కార్లతో 2వ స్థానానికి పడిపోయింది.
- స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఇండోర్, సూరత్ సిటీలు ఫస్ట్ ప్లేస్ గెలుచుకున్నాయి. ఇండోర్‌కు మొదటిస్థానం రావడం ఇది ఏడోసారి. నవీ ముంబై ఈసారి మూడో స్థానంలో నిలుచుకున్నది. బెస్ట్ పర్ఫార్మింగ్ స్టేట్స్ జాబితాలో మహారాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ గెలుచుకున్నది.
- మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని ఆ రాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ తెలిపారు.
- 2027-28 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్లకుపైగా జీడీపీతో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవరించనుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- దేశీయ రైఫిల్ 'ఉగ్రం'ను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆవిష్కరించింది.
- టీ20ల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకోవడంతో పాటు వంద వికెట్లు తీసిన తొలి భారత క్రికెటర్‌గా దీప్తి రికార్డు నెలకొల్పింది.
- కొత్త తరం ఆకాశ్-ఎన్‌జీ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్ష చేశారు.
- ములుగు జిల్లా కన్నాయి గూడెంమండలంలోని గుర్రేవుల-భూపతిపురం గ్రామాల మధ్య గల వాగులో పాత రాతియుగం నాటి రాతిగొడ్డలి బయల్పడింది.
- ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం బాపనపల్లి సమీపంలోని పొలాల్లో ఓ రాయి పై 8వ శతాబ్దపు కాలం నాటి తెలుగు అక్షరాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ శాసనంలో మకరధ్వజ అను బిరుదును కలిగిన శ్రీ త్రిపురాంతకుడు అనే రాజు ఈ ప్రాంతాన్ని పాలించినప్పుడు రాయించినట్టుగా భావిస్తున్నారు.
- ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి సమీపంలోని కృష్ణాపురం పైన్ తోటల్లో అటవీశాఖ అధికారులు ఎకో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు.
- 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఇంటి నుంచి ఓటు (పోస్టల్ బ్యాలెట్) వేసేందుకు అవకాశం కల్పించనున్నారు.
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) పథకాన్ని ఈ నెల 15వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- తమిళనాడు రాజధాని చెన్నైలో 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2023 ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోదీతోపాటు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- బోయింగ్ నూతన గ్లోబల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూర్‌లో ప్రారంభించారు.
- ఎయిర్ ఇండియా సంస్థ తన దళంలోకి ఎయిర్‌బస్ ఏ350ని చేర్చింది.
- జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన విక్రమ్ ల్యాండర్‌లోని 'ది లేజర్ రెస్ట్రో రిఫ్లెక్టర్ ఎరే(ఎల్ఆర్ఏ) పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంపై లొకేషన్ మార్కర్‌గా పని చేస్తున్నట్టు ఇస్రో తెలిపింది.
- సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి దల్జిత్ సింగ్ చౌదరిని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- బయోలాజికల్ ఈ సంస్థ స్వదేశీయంగా తయారు చేసిన కోర్బీవ్యాక్స్ కోవిడ్ టీకాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అనుమతి వచ్చింది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతిపెద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించింది. 18.18 ఎకరాల స్థలంలో 206 అడుగుల ఎత్తులో 81 అడుగుల వేదిక మీద, 125 అడుగులతో అన్ని ఆధునిక హంగులతో కూడిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. స్మృతి వనం నిర్మాణాన్ని AP ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన KPC ప్రాజెక్ట్స్ లిమిటెడ్ విగ్రహ నిర్మాణం చేపట్టింది. నోయిడాలోని డిజైన్ అసోసియేట్స్ డిజైన్లను తయారు చేసింది.
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనున్నది. ఫిలిప్పీన్స్‌తో పాటు పలు దేశాలు బ్రహ్మోస్ క్షిపణిపై ఆసక్తి చూపుతున్నాయి.
- సుప్రీంకోర్టు ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వజ్రోత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు.

# కరెంట్ అఫైర్స్

## జాతీయం



- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్-విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రిష్టి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తర గతి ప్రజల కరెంటు బిల్లుల ఖర్చు తగ్గడమే కాకుండా, భారత దేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధం అవుతుంది.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- 18వ లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 96 కోట్ల మందికి పైగా పౌరులు ఓటేసేందుకు అర్హులుగా ఉన్నారు. వీరిలో 47 కోట్ల మంది మహిళలు, 18 లక్షల మంది దివ్యాంగులు. ఉన్నారని, మొత్తం ఓటర్లలో 1.73 కోట్ల మందికి పైగా 18-19 ఏండ్ల వయస్సుల వారేనని ఎన్నికల సంఘం పేర్కొన్నది.
- బిహార్‌లో జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్ మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమ కారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరా బాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక య్యారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయననుగవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోశ క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్టు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వాహనాల నంబరు పెట్టకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణించడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచించడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వ విజేతలుగా నిలిచింది.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.




- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహరాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి'ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారించింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు. ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం.

# కరెంట్ అఫైర్స్

## జాతీయం

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను పరిచయం చేశారు.
- రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్‌ఆర్‌సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- నీటి లోపల నిఘా కోసం ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కడ్‌కు చెందిన పరిశోధకులు అధునాతన మెరైన్ రోబోను అభివృద్ధి చేశారు. సముద్ర జలాలు, ఇతర నీటి వనరుల్లో అట్టడుగుకు సైతం చేరుకొని పని చేసేలా ఈ రోబోను రూపొందించారు.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచార కర్త, డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పూర్తయింది ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మొత్తం ఆస్తిలో ఏపీకి 58.32%, తెలంగాణకు 41.68% చెందే విధంగా రెండు రాష్ట్రాలు పరస్పరం ఆంగీకరించాయి
- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌లో భాగంగా ఈ 4.8 కిలోమీటర్ల ఎస్ప్లనడే-హౌరా మైదాన్ సెక్షన్‌ను నిర్మించారు. హౌరా మెట్రోస్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది. మెట్రో కారిడార్ మార్గం పొడవు 16.6 కిలోమీటర్లు, 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది.



- దేశంలో ప్రభుత్వ సారథ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 10లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అంచనా వేశారు
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మాడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- కేరళలోని తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్' ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- చంద్రయాన్-4 పేరుతో మరో మిషన్‌కు ఇస్రో సిద్ధమైంది. ఈ ప్రయోగం రెండు దశల్లో ఉంటుందని, ఇందుకోసం రెండు వాహక నౌకలను సిద్ధం చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల జరిగిన నేషనల్ సైన్స్ సింపోజియం కార్యక్రమంలో మాట్లాడుతూ తెలిపారు. చంద్రునిపై నుంచి రాళ్లు, మట్టి నమూనాలను తీసుకు రావటం లక్ష్యంగా పెట్టుకుంది. చంద్రయాన్-4లో ప్రొపల్షన్, డిసెండర్, అసెండర్, ట్రాన్స్‌ఫర్, రీ ఎంట్రీ అనే ఐదు రకాల మాడ్యూల్స్ ఉంటాయి.
- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భృతి అందచేయనున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది.
- లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ ఇవ్వలేమని సుప్రీంకోర్టు తెలిపింది. ఆర్టికల్ 105, 194ను సాకుగా చూపి వాళ్లు విచారణ నుంచి



తప్పించుకోవడం కుదరదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. పార్లమెంట్‌లో సభ్యులు ఏదైనా మాట్లాడినా లేక ఓటు వేసినా అలాంటి కేసుల్లో ఆర్టికల్ 105(2)ప్రకారం ఎంపీలకు పూర్తి రక్షణ ఉంటుంది. ఆ ఆర్టికల్ ప్రకారం వారిని విచారిం చడం కుదరదు.
- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు.
- కర్ణాటక ప్రభుత్వం విద్యుత్తు బైక్ ట్యాక్సీ సేవలపై మార్చి 6 నుంచి నిషేధం విధించింది.
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి వెంటనే దాన్ని ఆమోదించారు. ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ పదవీకాలం 2027 వరకు ఉన్నది.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్ మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహ సాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్‌కు అధికారికంగా 'శివశక్తి' పాయింట్ అని పేరు పెట్టేందుకు పారిస్‌లోని ఐఏయూ ఆమోదం తెలిపింది.
- ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21 రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఒక కుంభకోణం కేసులో సీఎం పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తొలి రాజకీయ నేత అరవింద్ కేజ్రీవాల్.
- భారత్‌లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, 1 శాతం జనాభా చేతిలో 40.1 శాతం సంపద ఉన్నది. 'భారతదేశంలో ఆదాయ, సంపదలో అసమానతలు, 1922 - 2023: ది రైజ్ ఆఫ్ ది బిలియనీర్ రాజ్' పేరుతో వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు చెందిన థామస్ పికెట్టి, లుకాస్ ఛాన్సెల్, నితిన్ కుమార్ భారతి ఒక నివేదిక రూపొందించారు.
- ప్రపంచంలోనే అత్యంత కలుషిత మెట్రోపాలిటన్ ప్రాంతంగా బీహార్‌లోని బెగుసరాయి నిలిచింది.
- మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ స్థాపనకు మహారాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) ప్రధాన కార్యదర్శిగా కర్ణాటకకు చెందిన దత్తాత్రేయ హొసబళె తిరిగి ఎన్నికయ్యారు.
- దేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న భారతదేశపు మొట్టమొదటి పునర్వినియోగ లాంచ్ వెహికల్ 'పుష్పక్ విమాన్'ను ఇస్రో విజయ వంతంగా పరీక్షించింది.
- కేరళ అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులపై సంతకాలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, ఇందుకు కారణాలు కూడా చెప్పడం లేదని పేర్కొంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో కేరళ ప్రభుత్వం పిర్యాదు చేసింది.
- టీబీ నుంచి రక్షణ కోసం అభివృద్ధి చేసిన 'ఎంటీబీవ్యాక్' టీకా క్లినికల్ ట్రయల్స్‌ను ప్రారంభించినట్టు భారత్ బయోటెక్ తెలిపింది.
- తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో జార్కండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్‌కు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయనే బాధ్యతలు నిర్వర్తిస్తారు.
- తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీలలో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) తాజా అధ్యయనంలో వెల్లడైంది. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2012-2016 మధ్య ఈ అధ్యయనం జరిగింది. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతా ల్లో రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉన్నది.
- నేల స్వభావాన్ని గుర్తించేందుకు వీలుగా ఇక్రిశాట్ పరిశోధకులు 'ప్లాస్మా ఆప్టికల్' సాయిల్ టెస్టింగ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు.
- మైక్రోసాఫ్ట్ తన విండోస్, సర్ఫేస్ విభాగాల అధిపతిగా భారతీయ మూలాలున్న ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరిని నియమించింది.
- మియామి ఓపెన్ ఫైనల్‌లో భారత స్టార్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి పురుషుల డబుల్స్ ఫైనల్ పోరులో 6-7 (7-3), 6-3, 10-6 తేడాతో ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా), ఆస్టిన్ క్రాయిసెక్ (అమెరికా)పై గెలిచింది. ఈ విజయం ద్వారా 44



ఏళ్ల వయసులో 'ఏటీపీ మాస్టర్స్ 1000' టైటిల్ నెగ్గిన ఆటగాడిగా బోపన్న చరిత్ర సృష్టించాడు.
- వన్డేల్లో 50 సెంచరీలతో రికార్డు నెలకొల్పిన భారత స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ తాజాగా టీ20ల్లో వంద అర్ధ శతకాలు చేశాడు.
- చిప్కో, సర్వోదయ ఉద్యమాల నేత, సామాజిక కార్యకర్త మురారి లాల్ (91) రుషికేశ్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. చిప్కో ఉద్యమానికి నాంది ఐన దశోలీ గ్రామ స్వరాజ్య మండల్‌కు మురారీలాల్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన తన గ్రామంలోని బంజరు భూములను సస్యశ్యామలంగా మార్చడంతోపాటు సహజ వనరుల సంరక్షణ, వినియోగానికి సంబంధించి వినూత్న విధానాలను రూపొందించారు.
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ క్యాటగిరీ వీఐపీ భద్రత కల్పించింది.
- భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది.
- ప్రపంచంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఐఐఎం-అహ్మదాబాద్ టాప్-25లో నిలిచింది. ఐఐఎం-బెంగళూరు, ఐఐఎం-కలకత్తా టాప్-50లో చోటు సాధించాయి.
- భారత్‌లో బ్రిటీష్ హైకమిషనర్‌గా లిండి కామెరాన్ నియమితులయ్యారు.
- విజయవాడలో జన్మించి, అమెరికాలో నివాసముంటున్న గోపీచంద్ తోటకూర(30) మొట్టమొదటి సారిగా వ్యక్తి అంతరిక్షానికి వెళ్లనున్న తెలుగు వ్యక్తిగా రికార్డు సృష్టించాడు. ఎన్‌ఎస్-25 మిషన్ పేరుతో చేపట్టనున్న అంతరిక్ష యాత్రకు బ్లూ ఆరిజిన్ సంస్థ ఎంపిక చేసిన ఆరుగురిలో గోపీచంద్ తోటకూర ఒకరు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్.
- ప్రజాశాంతి పార్టీకి ఎన్నికల కమిషన్ కుండ గుర్తు కేటాయించింది. ఇన్నాళ్లు ఆ పార్టీకి హెలికాప్టర్ గుర్తు ఉండేది.
- జులైలో హైదరాబాద్ వేదికగా కృత్రిమ మేధ సదస్సు నిర్వహిస్తారు.
- తెలుగమ్మాయి, ఇండియన్ అమెరికన్ నటి అవంతిక వందనపు ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ దక్షిణాసియా పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక అయ్యారు.
- ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ అత్యంత 100 మంది ప్రభావశీలుర జాబితా-2024లో భారత దేశానికి చెందిన పలువురు ప్రముఖులు చోటు దక్కించుకొన్నారు. వీరిలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, బాలీవుడ్ నటి ఆలియా భట్, ఒలింపియన్ రెజ్లర్ సాక్షి మాలిక్, నటుడు దేవ్ పటేల్ తదితరులు ఉన్నారు. అజయ్‌బంగా ప్రపంచ బ్యాంక్‌కు అధ్యక్షుడైన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సాక్షి మాలిక్ సీనియర్ రెజ్లర్లతో కలిసి ధర్నా నిర్వహించి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.
- భారత నౌకాదళ తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠిని నియమించారు.
- 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సాధికారిక సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆరోగ్య బీమా పథకాలకు ప్రస్తుతం ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది.
- భారత యువ సంచలనం గుకేశ్ ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో విజయం సాధించి 17 ఏళ్లకే టైటిల్ దక్కించుకున్న అతిపిన్న వయస్కుడిగా రికార్డుల్లో కెక్కాడు.

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ

## తెలంగాణ పరిశ్రమలు

**1. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కడి కళ క్రింది ఏ ప్రాంతంలో కలదు?**
1. పెంబర్తి (జనగామ) 2. చేర్యాల (సిద్దిపేట)
3. పోచంపల్లి (యాదాద్రి భువనగిరి)
4. సిరిసిల్ల (రాజన్న సిరిసిల్ల)

**2. క్రింది వాటిని జతపరుచుము.**
1. తెలంగాణ స్పిన్నింగ్ మిల్లు ఎ. నాగర్ కర్నూల్
2. నటరాజ్ స్పిన్నింగ్ మిల్లు బి. సంగారెడ్డి
3. ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్లు సి. నిర్మల్
4. సూర్యలక్ష్మి కాటన్ మిల్లు డి. మేడ్చల్ మల్కాజ్‌గిరి
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**3. T-HART ని విస్తరించుము.**
1. Telangana State Handicrafts and Artision Rival with Telecommunication.
2. Telangana State Handicrafts and Ancient Rival with Telecommunication.
3. Telangana State Handicrafts and Artision Rival with Technology.
4. Telangana State Handicrafts and Ancient Rival with Telecommunication.

**4. వజీర్ సుల్తాన్ టొబాకో ఫ్యాక్టరీకి సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?**
ఎ. దీనిని ఆజామాబాద్‌లో స్థాపించారు.
బి. 1920లో ఏర్పాటు చేసారు.
సి. స్వతంత్ర సంస్థగా 1983లో మారింది.
డి. ఇక్కడ ఛార్మినార్ సిగరెట్లను తయారుచేస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ, బి, సి, డి

**5. రాష్ట్రంలో మొదటిదశలో అభివృద్ధి చేసే పారిశ్రామిక కారిడార్లలో లేని పారిశ్రామిక కారిడార్ ఏది?**
1. హైదారాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్
2. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్
3. హైదరాబాద్-మంచిర్యాల పారిశ్రామిక కారిడార్
4. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్

**6. రాష్ట్రంలో అత్యధిక పారిశ్రామిక యూనిట్లు గల జిల్లా?**
1. జయశంకర్ భూపాలపల్లి
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి
3. రంగారెడ్డి 4. హైదరాబాద్

**7. ఈ క్రింది సిమెంట్ కంపెనీలు స్థాపించబడిన ప్రదేశాలను జతపరుచుము.**



1. నాగార్జున సిమెంట్ ఎ. వాడపల్లి (నల్గొండ)
2. ఎసిసి సిమెంట్ బి. బసంత్‌నగర్ (పెద్దపల్లి)
3. కేశోరామ్ సిమెంట్ సి. మంచిర్యాల
4. రాశి సిమెంట్ డి. మఠంపల్లి (సూర్యాపేట)
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**8. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణ రాష్ట్రమంతటా సిమెంట్ పరిశ్రమ వ్యాపించి ఉన్నది.
కారణం (ఆర్) ః రాష్ట్రంలో సున్నపురాయి నిల్వలు అత్యధికంగా ఉన్నందువలన
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**9. సిర్పూర్ పేపర్ మిల్లుకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఇది రాష్ట్రంలో తొలి కాగితపు పేపర్ మిల్లు.
బి. దీనిని 1938 సం.లో నిర్మాణం చేపట్టగా 1942 నుండి కాగితపు ఉత్పత్తిని ప్రారంభించినది.
సి. ఈ సంస్థ రంగుల కాగితాన్ని కూడా ఉత్పత్తి చేస్తుంది.
డి. ఇది కాగజ్‌నగర్ - కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉంది.

**10. టి.ఎస్.-ఐపాస్ దేనికి సంబంధించినది?**
1. తెలంగాణ ఐటి రంగాన్ని ప్రోత్సహించడం
2. తెలంగాణలో ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రోత్సహించడం.
3. తెలంగాణలో పరిశ్రమలు పెట్టడానికి అనుమతులివ్వడం
4. తెలంగాణ సెకండరీ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం.

**11. సింగరేణి కాలరీస్ కంపెనీ యొక్క పూర్వనామమును గుర్తించండి.**
1. దక్కన్ హైదరాబాద్ కంపెనీ లిమిటెడ్
2. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్
3. దక్కన్ నిజాం కంపెనీ లిమిటెడ్
4. నిజాం దక్కన్ కంపెనీ లిమిటెడ్

**12. క్రింది వాటిని జతపరుచుము**
1. సిల్వర్ ఫిలిగ్రీ ఎ. కరీంనగర్
2. టాయ్స్ బి. నిర్మల్
3. దర్రీస్ సి. వరంగల్
4. పెంబర్తి లోహక్రాఫ్ట్ డి. జనగాం
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**13. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి భౌగోళిక గుర్తింపు పొందిన కుటీర పరిశ్రమ ఏది?**
1. నిర్మల్ కోయ బొమ్మలు
2. చేర్యాల్ స్క్రోల్ పెయింటింగ్స్
3. పోచంపల్లి ఇక్కత్ చీరలు
4. నారాయణపేట చేనేత చీరలు

**14. వైద్య పరికరాల పార్కును ఎక్కడ స్థాపించారు?**
1. శామీర్ పేట, మేడ్చల్
2. జహీరాబాద్, సంగారెడ్డి
3. మహేశ్వరం, రంగారెడ్డి
4. సుల్తాన్‌పూర్, సంగారెడ్డి

**15. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణలో నూలు వస్త్ర పరిశ్రమ ఎక్కువగా అభివృద్ధిలో ఉంది.
కారణం (ఆర్) - రాష్ట్రంలో పత్తిపంట అత్యధికంగా పండించడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**16. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించుము.**
ఎ. హైటెక్ సిటీని హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ సిటీగా పిలుస్తారు.
బి. ఇది మాదాపూర్‌లో నిర్మించబడిన టెక్నాలజీ టౌన్‌షిప్
సి. మొదట నిర్మించబడినది సైబర్ టవర్స్ (1998)
డి. హైదరాబాద్ నగరాన్ని దేశ ఐటి రాజధానిగా పిలుస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**జవాబులు:** 1)1, 2)2, 3)3, 4)4, 5)3, 6)2, 7)1, 8)1, 9)4, 10)3, 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)4,



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**ప్రాక్టీస్ బిట్స్:**

**18. నీతి ఆయోగ్‌కు సంబంధించి కింది వానిలో సరైనది గుర్తించుము**
1. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, సహకార సమాఖ్య విధానాన్ని మెరుగుపరచడం, నీతి ఆయోగ్ ముఖ్య లక్ష్యం.
2. భారతప్రధానమంత్రి నీతి ఆయోగ్ యొక్క ఎక్స్ అఫిషియో చైర్ పర్సన్
3. నీతి ఆయోగ్‌లో 8మంది పూర్తికాల సభ్యులు ఉన్నారు.
4. నీతి ఆయోగ్ అనేది భారత ప్రభుత్వ విధాన థింక్ ట్యాంక్. ఇది ప్రణాళిక సంఘం స్థానంలో వచ్చింది.
జవాబు : డి

**19. 2021-22 మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం భారతదేశంలో అత్యధిక మానవాభివృద్ధి ర్యాంకు ఉన్న రాష్ట్రం ఏది?**
ఎ. కర్ణాటక బి. కేరళ
సి. పంజాబ్ డి. గోవా
జవాబు : బి

**20. యుఎన్‌డిపి మద్దతుతో ఆక్స్‌ఫర్డ్ పావర్టీ & హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అభివృద్ధి చేసిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ కింది అంశాలలో దేనిని కవర్ చేస్తుంది?**
1. జాతీయ స్థాయిలో బడ్జెట్ లోటు మరియు జిడిపి వృద్ధి రేటు
2. జాతీయస్థాయిలో కొనుగోలు శక్తి సమానత్వం
3. గృహస్థాయిలో విద్య, ఆరోగ్యం, ఆస్తులు మరియు సేవలను కోల్పోవడం.
కింద ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని గుర్తించండి.
ఎ. 1, 2 మరియు 3 బి. 1 మరియు 3 మాత్రమే
సి. 3 మాత్రమే డి. 1 మరియు 2 మాత్రమే

## పంచవర్ష ప్రణాళికలు

జవాబు : సి

**21. మొదటి పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య
బి. పి.సి. మహలనోబిస్
సి. గుల్జారీలాల్ నంద
డి. కె.సి. పంత్ జవాబు : ఎ

**22. రెండవ పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. అశోక్ మెహతా బి. డి.ఆర్. గాడ్గిల్
సి. వి.టి. క్రిష్ణమాచారి డి. మహలనోబిస్

**23. మొదటి పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. జవహర్‌లాల్ నెహ్రూ
బి. పి.సి. మహలనోబిస్
సి. గుల్జారీలాల్ నంద డి. అశోక్ మెహతా
జవాబు : సి

**24. మూడవ పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. అశోక్ మెహతా & పీతాంబర్ పంత్
బి. అశోక్ రుద్ర & అలెన్ మన్నా
సి. పి.సి. మహలనోబిస్ డి. పి.ఎన్. హస్సర్
జవాబు : ఎ

**25. ఈ క్రింది వానిలో వార్షిక ప్రణాళికల కాలం ఏది?**
ఎ. 1963-66 బి. 1969-72
సి. 1960-63 డి. 1966-69
జవాబు : డి

**26. నాల్గవ పంచవర్ష ప్రణాళిక అధ్యక్షులు ఎవరు?**
ఎ. ఇందిరాగాంధీ బి. మన్మోహన్ సింగ్
సి. లాల్‌బహదూర్‌శాస్త్రి డి. గుల్జారీలాల్ నంద
జవాబు : ఎ

**27. నాల్గవ ప్రణాళికలో నిర్దేశిత వృద్ధి రేటు ఎంత?**
ఎ. 5.3% బి. 5.5%
సి. 5.7% డి. 5.9%
జవాబు : సి

**28. నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలం ఏది?**
ఎ. 1966-71 బి. 1969-74
సి. 1970-75 డి. 1968-1973
జవాబు : బి

**29. నాల్గవ ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. అశోక్ మెహతా బి. పి.ఎన్. హస్సర్
సి. డి.ఆర్. గాడ్గిల్ డి. ఎన్.డి. తివారీ
జవాబు : సి

**30. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం ఏది?**
ఎ. వ్యవసాయరంగం
బి. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి
సి. మానవ వనరుల అభివృద్ధి
డి. భారీ తరహా పరిశ్రమల అభివృద్ధి
జవాబు : డి

**31. మూడవ పంచవర్ష ప్రణాళిక ఏ నమూనా ఆధారంగా రూపొందించబడినది?**
ఎ. హరడ్ - డోమర్ నమూనా
బి. ఎల్‌పిజి నమూనా
సి. అశోక్ మెహతా నమూనా
డి. మహలనోబిస్ నమూనా
జవాబు : సి

**32. మూడవ పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధి రేటు ఎంత శాతం?**
ఎ. 2.4 బి. 2.6 సి. 2.8 డి. 3.5
జవాబు : సి

**33. ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలం?**
ఎ. 1974-79 బి. 1975-80
సి. 1974-78 డి. 1976-1981
జవాబు : ఎ

**34. ఐదవ పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. యస్.బి. చవాన్
బి. పి.ఎన్. హస్సర్
సి. డి.ఆర్. గాడ్గిల్
డి. సి.ఎమ్. త్రివేది
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అంతర్జాతీయం

**మే 13 - మే 19**

- గాజాలో ఐక్యరాజ్య సమితి తరఫున విధులు నిర్వహిస్తున్న భారత మాజీ సైనికాధికారి కల్నల్ అనిల్ వైభవ్ కాలే ఐరాస వాహనంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఐక్యరాజ్య సమితి విచారం వ్యక్తం చేసింది.
- కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో భారత్, పాక్, బంగ్లాదేశ్ విద్యార్థులపై దాడులు జరుగుతున్నాయి. స్థానికులు వైద్య కళాశాలల హాస్టళ్లపై విరుచుకు పడటంతో ముగ్గురు పాక్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. భారత విద్యార్థులతో సహా మరి కొందరు గాయపడ్డారు.
- తైవాన్ పార్లమెంట్ లో ఎంపీలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తీవ్ర గందరగోళం సృష్టించారు.
- సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ వల్ల వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు.
- అత్యంత తక్కువ ఉష్ణోగ్రతల వద్ద మెదడు కణజాలాన్ని గడ్డకట్టేలా చేసి, తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చేలా చేయడానికి సాయపడే క్రయోజెనిక్ ఫ్రీజర్‌ను చైనాలోని ఫుడాన్ వర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనికి 'మెడీ'గా నామకరణం చేశారు. మెడీ ఫ్రీజర్ నుంచి తీసిన అనంతరం మెదడులోని నాడీవ్యవస్థ పాడవ్వకుండా ఉండటమే కాకుండా గతంలో పనిచేసినట్టుగానే అన్ని విధులను నిర్వహిస్తున్నట్లు పరిశోధనలకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ షిచెంగ్ షో చెప్పారు.
- పర్యావరణ పరిరక్షణకు అవిరళ కృషి చేసిన వ్యక్తులకు పదేళ్ల బ్లూ రెసిడెన్సీ వీసాను మంజూరు చేయనున్నట్లు యూఏఈ ప్రకటించింది. సముద్ర జంతుజాలాలు, భూమిపై ఉండే జీవావరణ వ్యవస్థలు, వాయు నాణ్యత, సుస్థిర సాంకేతికత తదితర రంగాల్లో కృషి చేసిన వారికి ఈ వీసాలు మంజూరు చేస్తారు.
- సింగపూర్ నాలుగో ప్రధానిగా ఆర్థికవేత్త లారెన్స్ వాంగ్ (51) ప్రమాణస్వీకారం చేశారు.
- గూగుల్‌కు పోటీగా కృత్రిమ మేధస్సుతో కూడిన సెర్చ్ ఇంజిన్ 'చాట్ జీపీటీ ఏఐ'ను త్వరలో ఆవిష్కరించబోతున్నట్లు 'ఓపెన్ ఏఐ' ప్రకటించింది.
- ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ గల్లంతైంది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ సరిహద్దుల్లో ఓ డ్యామ్ ప్రారంభోత్సవానికి హెలికాప్టర్‌లో బయలుదేరారు.
- స్లోవేకియా ప్రధాన మంతరి రాబర్ట్ ఫికోపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఫికో తీవ్రంగా గాయపడ్డారు.
- రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండురోజులు చైనాలో పర్యటించారు.

# రాష్ట్రీయం

- రోదసిలోకి వెళ్లిన తొలి భారతీయ పర్యాటకుడిగా గోపి తోటకూర రికార్డు నెలకొల్పారు. 1984లో భారత సైన్యానికి చెందిన వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ రోదసిలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర నమోదు చేశారు. ఆ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా గోపి తోటకూర రికార్డు నెలకొల్పారు.
- విదేశీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లండన్ కు చేరుకున్నారు.
- ఏపీలో ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ వాయిదా పడింది. గ్రామ, వార్డు సచివాలయాలకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ అనంతరం పలు చోట్ల చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై భారత ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవాహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ కు సమన్లు జారీ చేసింది.
- తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.





# వీక్లీ రౌండప్

# జాతీయం

**మే 13 - మే 19**

- లోక్‌సభ ఎన్నికల్లో మొదటి నాలుగు దశల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం వెల్లడించింది. మొత్తం 97 కోట్ల ఓటర్లలో 45.10 కోట్ల మంది ఓటు వేశారు. నాలుగో దశలో 69.16 శాతం పోలింగ్ (2019 ఎన్నికల కంటే 3.65 శాతం ఎక్కువ) నమోదైంది. మొదటి దశలో 66.14 శాతం (గత ఎన్నికల్లో 69.64 శాతం), రెండో దశలో 66.71 శాతం (గతంలో 69.64), మూడో దశలో 65.68 శాతం (గతంలో 69.64) పోలింగ్ నమోదైంది.
- ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దౌర్జన్యం చేశారన్న ఆరోపణలపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- అమర్‌నాథ్ యాత్ర కోసం 65,000 మందికిపైగా భక్తులు పేర్లు నమోదు చేసుకున్నారు. వచ్చే నెల 29 నుంచి ఈ యాత్ర ప్రారంభం కాబోతున్నది.
- ప్రముఖ బ్యాంకర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నారాయణ్ వఘుల్ (88) చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.
- కోవాగ్జిన్ తీసుకున్న ఏడాది తర్వాత 30 శాతం మందిలో ఆరోగ్య సమస్యలు వచ్చినట్లు బీహెచ్‌యూ నివేదిక పేర్కొంది. ఐతే ఈనివేదిక శాస్త్రీయతపై పలు సందేహాలు వ్యక్తమౌతున్నాయి.
- పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద తొలిసారి 14 మందికి భారత పౌరసత్వ సర్టిఫికెట్లు అందజేశారు.



- భారత ఫుట్‌బాల్ జట్టు దిగ్గజం సునీల్ ఛెత్రి కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
- బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత సుశీల్ కుమార్ మోదీ(72) కన్నుమూశారు. గత కొన్ని నెలలుగా ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.
- ఛత్తీస్‌గఢ్‌లో సెమ్రా ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు.
- మనీల్యాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.
- ఎలోర్డా బాక్సింగ్ టోర్నీలో నిఖత్ జరీన్, మీనాక్షి పసిడి పతకం సాధించారు. అనామిక(50కిలోలు), మనీశ(60కిలోలు) రజత పతకాలు సాధించారు. యైఫబాసింగ్, అభిషేక్, విశాల్, గౌరవ్ చౌహాన్, సోను మంజు, షలకసింగ్, మోనిక కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా భారత్ 12 పతకాలు సాధించింది.
- దేశంలో కొత్త, పాత పార్లమెంట్ భవనాల సెక్యూరిటీ బాధ్యతను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(CISF)కు అప్పగించారు. మే 20వ తేదీ నుంచి 3 వేల 300 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బందిని పార్లమెంట్ భద్రతకు వినియోగించనున్నారు.
- గత దెబ్బయి ఏళ్లుగా చేతిలో బాంబులు పెట్టుకొని బెదిరించిన పాకిస్థాన్ ఇప్పుడు భిక్షాపాత్ర పట్టుకొని తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు.
- తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటుకానున్న చోట 1,500 ఎకరాల్లో 'స్పేస్ పార్క్' నిర్మాణం కోసం ఇస్రోతో తమిళనాడు ప్రభుత్వ నిర్వహణలోని 'టిడ్కో' ఒప్పందం కుదుర్చుకుంది
- భారత తొలి ప్రధాని నెహ్రూ హయాంలోనే చైనా దురాక్రమణకు దేశ భూభాగాన్ని కోల్పోయామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.
- ఇటీవలే సింగపూర్, హాంకాంగ్‌లో నిషేధానికి గురైన భారత్‌కు చెందిన మసాలాల కంపెనీలు ఎవరెస్ట్ , ఎండీహెచ్ కంపెనీలపై తాజాగా నేపాల్ కూడా బ్యాన్ విధించింది.
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన విషయంలో ప్రత్యేక మినహా యింపు ఇవ్వలేదని సుప్రీంకోర్టు పేర్కొంది.
- సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఎన్నికయ్యారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

**యూపీఎస్సీ సీడీఎస్ (2) 2024 నోటిఫికేషన్**

యూపీఎస్సీ ప్రతియేట ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సుల్లో ఉద్యోగ నియామక పరీక్షలకై నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్‌ఈ) 2024-25 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ఎంపికైన వారికి శిక్షణ అనంతరం త్రివిధ దళాల్లో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగావకాశం కల్పిస్తారు. డిగ్రీ అర్హత కలిగిన అవివాహిత పురుషులు, మహిళలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. యూపీఎస్సీ- కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (2), 2024 ద్వారా మొత్తం 459 ఖాళీలను భర్తీ చేయనున్నారు.



మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ పోస్టులకు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉంటే సరిపోతుంది. నేవల్ అకాడెమీ ఉద్యోగాలకు మాత్రం ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణులై ఉండాలి. ఎయిర్ ఫోర్స్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి. అలాగే ఓటీఏ ఎస్ఎస్‌సీ నాన్ టెక్నికల్ పోస్టులకు మాత్రమే మహిళలు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇండియన్ మిలిటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీల పోస్టులకు జులై 2, 2001 నుంచి జులై 1, 2006 మధ్య జన్మించి ఉండాలి. ఎయిర్ ఫోర్స్ అకాడెమీ పోస్టులకు జులై 2, 2001 నుంచి జులై 1, 2005 మధ్య పుట్టినవారు అర్హులు. ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ పోస్టులకు జులై 2, 2000 నుంచి జులై 1, 2006 మధ్య జన్మించి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మే 15 నుంచి జూన్ 4, 2024వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు సమయంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు. మిగిలిన కేటగిరీలకు చెందిన వారు రూ.200 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రాత పరీక్ష సెప్టెంబర్ 1, 2024 ఉంటుంది.

**విభాగాల వారీ ఖాళీల వివరాలు**

ఇండియన్ మిలిటరీ అకాడమీ(ఐఎంఏ), డెహ్రాడూన్- 100

ఇండియన్ నేవల్ అకాడమీ(ఐఎన్ఏ), ఎజిమల- 32

ఎయిర్ ఫోర్స్ అకాడమీ(ఏఎఫ్ఏ), హైదరాబాద్- 32

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై (మద్రాస్), ఓటీఏ ఎస్ఎస్‌సీ మెన్ నాన్ టెక్నికల్- 276

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై (మద్రాస్), ఓటీఏ ఎస్ఎస్‌సీ ఉమెన్ నాన్ టెక్నికల్- 19.

**టీఎస్ ఎప్‌సెట్ పరీక్షల ఫలితాలు..**



టీఎస్ ఎప్‌సెట్ పరీక్షల్లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ వారం రోజుల్లో విడుదల చేస్తారు. టీఎస్ ఎప్‌సెట్ పరీక్షల్లో ఇంజినీరింగ్ విభాగంలో సతివాడ జ్యోతిరాధిత్య శ్రీకాకుళం, గొల్లలేఖ హర్ష కర్నూల్,అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ఆలూరు ప్రణీత,అన్నమయ్య జిల్లా, నగుదశారి రాధాకృష్ణ విజయ నగరం తొలి రెండు స్థానాలు సాధించారు.

**సీపీగెట్ -2024**

తెలంగాణరాష్ట్రంలో పీజీ ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) - 2024 నోటిఫికేషన్ విడుదలైంది. సీపీగెట్ రిజిస్ట్రేషన్స్ మే నెల 18 నుంచి ప్రారంభమయ్యాయి. జులై 5 నుంచి ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం www.osmania.ac.in, www. ouadmissions. com, www.cpget.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

**తెలంగాణ ఈసెట్ ఫలితాలు**

తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈసెట్)-2024 ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 23,330 మంది పరీక్ష రాయగా, 22, 365 మంది క్వాలిఫై అయ్యారు.